విశాల భారతి

24-12-2025

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 354


## 'కార్యదర్శుల పనితీరుపై
# నేనే సమీక్షిస్తా'

సచివాలయ ఉద్యోగులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు

ప్రభుత్వ శాఖలు, అధికారుల మధ్య సమన్వయం ఉండాలన్నారు

ప్రతి నెల కార్యదర్శుల పనితీరుపై సీఎస్ సమీక్షిస్తారని తెలిపారు

ప్రతి నెల కార్యదర్శులు సీఎస్‌కు రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు

కార్యదర్శుల పనితీరుపై స్వయంగా తానే సమీక్షిస్తానని సీఎం చెప్పారు

ముఖ్యమైన విభాగాలకు పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సచివాలయంలోని అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సచివాలయంలోని అన్ని విభాగాల కార్యదర్శులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఎలాంటి ఫలితాలు రావని సీఎం అధికారులకు సూచించారు. ప్రతి నెల కార్యదర్శుల పనితీరుపై సీఎస్(ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) సమీక్షిస్తారని తెలిపారు. ప్రతి నెల కార్యదర్శులు సీఎస్‌కు రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి 3 నెలలకోసారి కార్యదర్శుల పనితీరుపై స్వయంగా తానే సమీక్షిస్తానని సీఎం చెప్పారు. అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయడం కీలకమని, అభివృద్ధి విషయంలో



సమన్వయం కోసం మెకానిజం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించామన్నారు. కొన్ని ప్రణాళికలు మిగతా 2లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో
# బిగ్ ట్విస్ట్!



ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక దశకు చేరుకుంది

కీలక నేతలకు సిట్ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైంది

కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు త్వరలోనే నోటీసులు

అసెంబ్లీ సమావేశాల తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభం

సిట్ అధికారులు పలు ఆసక్తికర విషయాలను గుర్తించారు

ఓ టీవీ ఛానల్ ఎండీతో కలిసి ట్యాపింగ్ చేయించినట్లు సమాచారం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక దశకు చేరుకుంది. ఈ వ్యవహారంలో గత ప్రభుత్వంలోని కీలక నేతలకు సిట్ నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు త్వరలోనే నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల అనంతరం ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే ట్యాపింగ్ జరిగినట్లు కీలక నిందితుడు ప్రభాకర్ రావు పేర్కొన్నట్లు సమాచారం. ఇటీవల సిట్ అధికారులు రివ్యూటీ కమిటీలో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను మరోసారి విచారించారు. సాధారణ పరిపాలన శాఖ మాజీ పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావును కూడా విచారించిన అధికారులు, అప్పట్లో ఫోన్ ట్యాపింగ్ నంబర్ల మంజూరు, అందుకు అనుమతులపై ప్రశ్నించారు. మాజీ ఐఏఎస్ అధికారి సోమేశ్ కుమార్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఐపీఎస్ అధికారి నవీన్ చంద్రకు సిట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు పలు ఆసక్తికర విషయాలను గుర్తించారు. ఒక ప్రముఖ టీవీ ఛానల్ ఎండీతో కలిసి మాజీ మంత్రి హరీష్‌రావు ట్యాపింగ్ చేయించినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. అలాగే, మరికొంతమంది ప్రముఖులపై నిఘా ఉంచేందుకు మాజీ మంత్రి కేటీఆర్ ఈ ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రత్యర్థులు, పౌర సమాజ ప్రతినిధులు, సొంత పార్టీ నేతలపై కూడా నిఘా పెట్టారనే కోణంలో దర్యాప్తు సంస్థ లోతుగా విచారణ జరుపుతోంది.

మిగతా 3లో..



## బంగ్లా హైకమిషన్ వద్ద
# వీహెచ్‌పీ నేతల నిరసన

బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై కొనసాగుతోన్న మూక దాడులు

మహమ్మద్ ప్రవక్తను ఓ హిందువు అవమానించారని ఆరోపణ

దాడిచేసిన ప్రాణాలు తీసిన ఇస్లామిక్ వేర్పాటువాదులు

ఢిల్లీలోని బంగ్లా హైకమిషన్ ఎదుట

వీహెచ్‌పీ సంఘాలు భారీ నిరసన

నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది

ఆందోళనకారులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు

02

## కేసీఆర్ పాలనలో ఇరిగేషన్‌కు
# చీకటి రోజులు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభలో కీలక వ్యాఖ్యలు

తెలంగాణ రాష్ట్ర సాగునీటి రంగంపై గత పదేళ్లలో విధ్వంసం

పాలమూరు పూర్తి చేయాలనే కనీస చిత్తశుద్ధి లేదు

ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఏనాడూ డిమాండ్ చేయలేదు

బీఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు

కమిషన్ల కోసమే ప్రాజెక్టులను మార్చారని ఆరోపించారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర సాగునీటి రంగంపై గత పదేళ్లలో జరిగిన విధ్వంసాన్ని ఎండగడుతూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభలో కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలనే కనీస చిత్తశుద్ధి లేదని ఆయన ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తమ వాటాగా ఉన్న 299 టీఎంసీల నీటిలో పాలమూరునల్గొండ జిల్లాల ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ప్రభుత్వం ఏనాడూ గట్టిగా డిమాండ్ చేయలేదని మండిపడ్డారు. పదేళ్ల సుదీర్ఘ పాలనలో బీఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయిందని, కానీ కాళేశ్వరం పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తే చివరికి మూడు బ్యారేజీలు కూలిపోయే పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు. గత పాలకుల నిర్వాకం వల్ల పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఏకంగా 27 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, కనీసం ఒక్క ఎకరాకు కూడా నీరు అందించలేకపోయారని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇరిగేషన్ శాఖకు ఎంతో మంచి పేరు ఉండేదని, కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టులను మార్చారని ఆరోపించారు. ఒక ట్రంక్ లైన్ వేసి, అందులో భారీగా లాభపడి, దానికే ఆహా ఓహో అంటూ సంబరాలు జరుపుకోవడం వారి స్థాయికి నిదర్శనమని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టినప్పుడు, వాటిని ఆపాలని కోరుతూ కేంద్రం అపెక్స్ మీటింగ్ ఏర్పాటు చేస్తే, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ సమావేశానికి హాజరుకాకపోవడం ఇరిగేషన్ శాఖ చరిత్రలోనే ఒక 'చీకటి రోజు' అని ఆయన అభివర్ణించారు.

బీఆర్ఎస్ వైఫల్యాలను గణాంకాలతో వివరిస్తూ, 2004 నుండి 2014 వరకు 715 టీఎంసీల కృష్ణా జలాలు బేసిన్ దాటి వెళ్తే, బీఆర్ఎస్ పదేళ్ల హయాంలో ఏకంగా 1442 టీఎంసీల నీళ్లు బేసిన్ దాటి బయటకు వెళ్లిపోయాయని మంత్రి వెల్లడించారు. ఎస్ఎల్బీసి పనులను పదేళ్లలో పూర్తి చేయలేకపోయిన బీఆర్ఎస్, కోవిడ్ నెపం చెప్పడం హాస్యాస్పదమని, కోవిడ్ ఉన్నప్పుడు కాళేశ్వరం పనులు ఎలా పూర్తి చేశారని ఆయన ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక రాయలసీమ లిఫ్ట్ పనులు ఆగిపోయాయని, వచ్చే మూడేళ్లలో ఎస్ఎల్బీసి పనులను పూర్తి చేస్తామని సభకు హామీ ఇచ్చారు. మాజీ మంత్రి హరీష్‌రావుపై విమర్శలు చేస్తూ, బడ్జెట్ రిలీజ్ చేయగానే కమిషన్లు తీసుకునే అలవాటు తమకు లేదని, హరీష్ రావుకు ఉన్న పద్మాలయ స్టూడియో అలవాట్లు తమకు ఉండవని మిగతా 3లో..

## మరోసారి పంజా
## విసిరిన ఏసీబీ

- తెలంగాణ ఏసీబీ వలకు భారీ తిమింగలం చిక్కింది
- మహబూబ్‌నగర్ డీటీసీ కిషన్ నాయక్‌ను ఏసీబీ అరెస్ట్ చేసింది
- ఎక్స్‌ట్రాలు చేస్తోన్న పోలీసులను వదలిపెట్టమని హెచ్చరించారు
- కిషన్ నాయక్ భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు
- సుమారు రూ.200 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు
- కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు



02

## కేసీఆర్ ఎన్నో కుటుంబాల్లో
# చిచ్చురగిలించారు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది

ఈ కేసుపై సిట్ దర్యాప్తు సంస్థ స్పీడ్ ను పెంచింది

సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా టీమ్‌ను ఏర్పాటు

కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు నోటీసులు జారీ చేసే చాన్స్

దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు

సిట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు బండి పేర్కొన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై సిట్ దర్యాప్తు సంస్థ స్పీడ్ ను పెంచింది. ఈక్రమంలో సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తొమ్మిది మంది పోలీసుల టీమ్‌ను ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఏ సమయంలో అయిన కేసీఆర్‌కు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు నోటీసులు జారీ చేసే చాన్స్ ఉందని వార్తలు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. ఈ క్రమంలో దీనిపై మిగతా 2లో..





## నేడే నింగిలోకి
# బ్లూబర్డ్-2

- శ్రీహరి కోటలోని ఇస్రో నేడు కీలక ప్రయోగానికి సిద్ధమైంది
- బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభమైనట్లు తెలిపారు
- ఎల్‌వీఎం3-ఎం6 వ్యోమనౌక నింగిలోకి ఎగరనుంది
- ఉపగ్రహం బరువు 6,500 కిలోలు ఉన్నట్లు తెలుస్తోంది
- ఇది మొబైల్ కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు
- నెట్‌వర్క్‌లు అందించలేని కవరేజ్ అంతరాలను పూరించనుంది

02

# ఎక్కడ దాక్కున్నా తాటతీస్తాం

మాజీ మంత్రి హరీశ్ రావు పోలీసులకు మాస్ వార్నింగ్

ఫోన్ ట్యాపింగ్ కేసులో నాకు నోటీసులు ఇచ్చే అవకాశం

ఎక్స్‌ట్రాలు చేస్తోన్న పోలీసులను వదలిపెట్టమని హెచ్చరించారు

అతి చేస్తోన్న పోలీస్ అధికారులను గుంజకొస్తాం అన్నారు

ఇల్లు కూలగొడితే ఫిర్యాదు తీసుకోవడం లేదని ఆరోపించారు

డీజీపీ శివధర్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

కమిషన్ల కోసమే ప్రాజెక్టులను మార్చారని ఆరోపించారు

02



# బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై కొనసాగుతోన్న మూక దాడులు

**విశాలభారతి, నేషనల్:**

నాలుగు రోజుల కిందట హిందూ వ్యక్తి దీపు చంద్ర దాస్ హత్యను ఖండిస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట విశ్వ హిందూ పరిషత్ సహా హిందూ సంఘాలు మంగళవారం ఉదయం భారీ నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా బారికేడ్లను తోసుకుంటూ ఆందోళనకారులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణకు దారితీసింది. వీహెచ్‌పీ ఆందోళనకు పిలుపునివ్వడంతో బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద ముందుస్తుగానే భారీ భద్రతను కల్పించారు. పోలీసులు, పారామిలటరీ బలగాలను అక్కడ మోహరించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, హింసకు వ్యతిరేకంగా హిందూ జాగరణ్ మంచ్, విశ్వహిందూ పరిషత్‌లు ఆ దేశ వీసా అప్లికేషన్ సెంటర్ వద్ద సోమవారం నిరసనలు చేపట్టారు. రెండు అంచెల్లో బారికేడ్లను ధ్వంసం చేసి లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేశారు. ముందుగానే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎటువంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంటూ చర్యలు తీసుకున్నాయి. ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లోని ఇండియన్ హై కమిషనర్ ప్రణయ్ వర్మకు బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ సమన్లు జారీచేసినట్టు మీడియా నివేదించింది. గతేడాది రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ గతవారం జరిగిన కాల్పుల్లో చనిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చిన ఇస్లామిక్ వేర్పాటువాదులు విధ్వంసానికి పాల్పడ్డారు. భారత హైకమిషన్, కాన్సులేట్స్ సహా హిందూ మైనార్టీలను లక్ష్యంగా చేసుకున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలూ తాత్కాలికంగా వీసా ప్రక్రియను నిలిపివేశాయి.

బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, మత ప్రదేశాలు, ఆలయాల విధ్వంసం ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ గార్మెంట్



ఫ్యాక్టరీలో పనిచేసే దీపు చంద్ర దాస్ మహమ్మద్ ప్రవక్తను అవమానించాడనే ఆరోపణలతో దాడిచేసి కొట్టి చంపారు. అనంతరం జాతీయ రహదారిపైకి ఈడ్చుకొచ్చి మధ్యలో ఉన్న చెట్టు వేలాడదీసి నిప్పంటించారు. ఈ అమానవీయ ఘటనను అడ్డుకోడానికి పోలీసులు సహా ఏ ఒక్కరూ ప్రయత్నించలేదు. అతడు దైవదూషణ చేశాడనడానికి ఎటువంటి ఆధారాలు లేవని తర్వాత పోలీసులు ప్రకటించారు. అక్కడ జరుగుతోన్న పరిణామాలు, మైనార్టీల భద్రత, దౌత్య ఆందోళన వ్యక్తం చేసిన భారత్.. అదే సమయంలో ఢాకా నుంచి వస్తోన్న తప్పుదోవ పట్టించే కథనాలను తిరస్కరించింది. ఢిల్లీ ఆందోళనలో సర్వ భారతీయ హిందీ బెంగాలీ సంగతన్, వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సౌత్ క్యాంపస్ మెట్రో స్టేషన్ వద్ద.. బంగ్లాదేశ్‌లో హిందువులు, వారి భద్రతపై నినాదాలు చేశారు. 'భారత్ మాతా కీ జై', 'యూనస్ సర్కారు హోష్ మే ఆవో', 'హిందూ హత్యలు బంద్ కరో' అంటూ నినదించారు. మైమెన్సింగ్ జిల్లా భలూకా ప్రాంతంలో హిందువును కొట్టి చంపి నిప్పంటించారు. దీపు చంద్ర దాస్ అనే 30 కార్మికుడిపై జరిగిన ఈ అమానవీయ దాడి ఉలిక్కిపడేలా చేసింది. మహమ్మద్ ప్రవక్తను అవమానించాడనే ఆరోపణలతో ఉన్మాదులు ఈ దారుణానికి ఒడిగట్టారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న దుండగులు.. అత్యంత క్రూరంగా వ్యవహరించారు. గురువారం రాత్రి చోటుచేసుకున్న ఈ ఘటన బంగ్లాదేశ్‌లో మైనార్టీల దయనీయ పరిస్థితికి అద్దం పడుతుంది. భారత్‌కు వ్యతిరేకంగా ర్యాలీలు, ఆందోళనలు చేపట్టిన ర్యాడికల్ గ్రూప్‌లే ఈ దారుణానికి ఒడిగట్టాయి.దీపు చంద్ర దాస్‌ను చంపిన తర్వాత, అతడి మృతదేహాన్ని ఢాకామైమెన్సింగ్ నేషనల్ హైవే పక్కన ఉన్న ఒక చెట్టుకు మృతదేహాన్ని వేలాడదీసి నిప్పంటించారు.. బహిరంగంగా ఇంతటి దారుణం జరుగుతున్నా అడ్డుకునే వారు లేకపోవడం అక్కడి అరాచక పరిస్థితులకు అద్దం పడుతోంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, మానవ హక్కుల సంఘాలు మరియు అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

గతవారం కాల్పుల్లో గాయపడిన విద్యార్థి నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణంతో మరోసారి బంగ్లాదేశ్‌లో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది ఆగస్టులో షేక్ హసీనా పదవి నుంచి దిగిపోవడానికి కారణమైన రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో హాడీ కీలకంగా వ్యవహరించాడు. ఇక, దీపు చంద్ర దాస్ హత్యను యూనస్ నాయకత్వంలోని మధ్యంతర ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. నూతన బంగ్లాదేశ్‌లో అటువంటి హింసకు తావులేదని, ఇంతటి దారుణమైన నేరానికి ఒడిగట్టినవార్ని వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది.

# మరోసారి పంజా విసిరిన ఏసీబీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వలకు భారీ తిమింగలం చిక్కింది.ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన మహబూబ్ నగర్ డీటీసీ కిషన్ నాయక్‌ను ఏసీబీ అరెస్ట్ చేసింది. ట్రాన్స్‌ఫోర్ట్ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కిషన్ నాయక్ భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తించారు. వీటి విలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.200 కోట్ల వరకు ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లో కిషన్ స్వగృహం సహా మహబూబ్‌నగర్ ఆర్టీఓ కార్యాలయంలో సోదాలు చేపట్టి కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు ఏసీబీ అధికారులు. ఆదాయానికి మించిన ఆస్తులున్నాయని నమోదైన కేసులో మహబూబ్‌నగర్ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ కిషన్ ఆస్తులపై బుధవారం ఉదయ 5 గంటల నుంచి అవినీతి నిరోధక శాఖ సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహం సహా మహబూబ్‌నగర్ ఆర్టీఓ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. కిషన్ ఇల్లు, బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన అధికారులు రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలు, డాక్యుమెంట్స్, బంగారం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో అక్రమ ఆస్తులను గుర్తించినట్లు పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ఆరు చోట్ల, నిజామాబాద్‌లో మూడు చోట్ల, నారాయణఖేడ్‌లో మూడు చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపారు ఏసీబీ అధికారులు. నారాయణఖేడ్‌లో 30 ఎకరాలు, నిజామాబాద్‌లో 10 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ ఆస్తులను గుర్తించినట్లు వెల్లడించారు.



పాట్ మార్కెట్‌లోని అజిత్ గోల్డ్ దుకాణంలో కిషన్ నాయక్ పేరిట ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కిలో బంగారంతో పాటు, నిజామాబాద్‌లో లహరి అంతర్జాతీయ హోటల్, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించామన్నారు. డాక్యుమెంట్ విలువ ప్రకారం రూ.12 కోట్ల పైగా అక్రమ ఆస్తులు గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ రెండింతలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చామని తెలిపారు ఏసీబీ డీఎస్పీ. దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని బంధువు విజయ్ ఇంట్లో పలు డాక్యుమెంట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కిషన్ నాయక్‌ను కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు తెలుసుకుంటామని చెప్పారు ఏసీబీ అధికారులు. రెండు రోజుల క్రితం మ్మం డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసులో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఏసీబీ డిఎస్పి వై.రమేష్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గత కొద్ది కాలంగా ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ విస్తృత తనిఖీలను చేపట్టడంతో పాటు వివిధ రకాల ట్రాన్సాక్షన్లపై నిఘా పెట్టి దాడులు నిర్వహిస్తున్నారు. వరంగల్ ఏసీబీ డిఎస్పి పై వచ్చిన ఆరోపణలపై విచారణ తో పాటు మిగతా జిల్లాల ఏసీబీ డీఎస్పీలపై ఏసీబీ ఉన్నతాధికారులు స్పష్టమైన నిఘా పెట్టడంతోపాటు కిందిస్థాయి అధికారులతో పాటు సిబ్బందిపై కూడా స్పష్టమైన నిఘాను పెట్టి పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం ఆర్టీవో కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పై పలు విధాలుగా వచ్చిన ఫిర్యాదుల పై ఏసీబీ అధికారులు దృష్టి సారించి రూ.70000 లను వివిధ ఏజెంట్ల ద్వారా తీసుకున్న క్రమంలో ఏసీబీ అధికారులు సస్పెక్ట్ తనిఖీలను నిర్వహించారు. ఈ దాడుల్లో వివిధ రకాల లైసెన్సులకు సంబంధించి ఏజెంట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణకు ఇస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. దీంతో వివిధ రకాల ఏజెంట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణకు డబ్బులు ఇస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు స్పష్టమైన సమాచారంతో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ దగ్గర రూ.70000 నగదు ను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై రమేష్ స్పష్టతను ఇచ్చారు. ఇంకా పూర్తిస్థాయిలో విచారణ జరిగిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

# నేడే నింగిలోకి బ్లూబర్డ్ 2

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

శ్రీహరి కోటలో ఇస్రోకు చెందిన బ్లూబర్డ్ బ్లాక్ 2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్6ను మోసుకెళ్లే ఎల్‌వీఎం3ఎం6 వ్యోమనౌక ఈరోజు ఉదయం 8:54 గంటలకు నింగిలోకి ఎగరనున్నట్లు wపేర్కొన్నారు. ఉపగ్రహం బరువు 6,500 కిలోలు ఉన్నట్లు తెలుస్తోంది. స్పేస్‌పోర్టులోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌వీఎం3ఎం6 వ్యోమనౌకను ప్రయోగించనున్నట్లు తెలిపారు. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది. బ్లూబర్డ్ బ్లాక్2 మిషన్ శాటిలైట్ ద్వారా నేరుగా మొబైల్ కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఉన్నా ఏ సమయంలో అయినా 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, మెసేజ్‌లు, వీడియో ప్రసారాలు చేసేందుకు వీలుగా ప్రయోగాన్ని చేపట్టారు. వాణిజ్య, ప్రభుత్వ అప్లికేషన్లకు సపోర్టు చేసేలా డిజైన్ చేశారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చైర్మన్ నారాయణన్ తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న విషయం తెలిసిందే. ఎల్‌వీఎం(3 నమూనాతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాయక మండపంలో ఇస్రో చైర్మన్‌కు ఆలయ అధికారులు అర్చకులు వేదాశ్వీరచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రయోగం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈరోజు ఉదయం 8:54 నిమిషాలకు ఎల్‌వీఎం3 రాకెట్ ద్వారా బ్లూబర్డ్ బ్లాక్2ను శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి అంతరిక్షానికి దూసుకెళ్లనుంది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఎల్వీఎం3 రాకెట్ సెల్యులార్ కవరేజ్ లేని ప్రాంతాలకు సేవలు అందించడానికి ఉద్దేశించిన భారీ మిషన్ అని తెలిపారు. 4జీ, 5జీ సిగ్నల్‌ను నేరుగా సాధారణ స్మార్ట్‌ఫోన్లకు అందించడం దీన్ని ఉద్దేశమని వెల్లడించారు. ఎల్వీఎం3 సిరీస్లో ఇది తొమ్మిదో మిషన్. ఇస్రోకు 101వ ప్రయోగం కూడా. 2025లో ఇస్రో చేపట్టిన ఐదోది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ అభివృద్ధి చేసిన బ్లూబర్డ్ బ్లాక్2ను ఉపగ్రహ టెలికమ్యూనికేషన్స్‌లో ఓ వ్యూహాత్మక ప్రయోగంగా దీన్ని భావిస్తోన్నారు. కక్ష్యలోకి వెళ్లిన అనంతరం ఇది తన 223 చదరపు మీటర్ల ఫేజ్‌అరే యాంటెన్నాను విస్తరిస్తుంది. లోఆర్బిట్‌లో అతిపెద్ద కమర్షియల్ కమ్యూనికేషన్ యాంటెన్నాగా రికార్డు సృష్టిస్తుందని ఇస్రో చైర్మన్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు, సముద్ర జలాలు, విమాన ప్రయాణాల్లో సాంప్రదాయ సెల్యులార్ నెట్‌వర్క్‌లు అందించలేని కవరేజ్ అంతరాలను పూరిస్తుందని వివరించారు.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఒకప్పుడు సైకిల్‌పై రాకెట్లను తీసుకెళ్లి ప్రయోగాలను చేపట్టింది. అంతరిక్ష ప్రయోగాల్లో దిగ్గజాలు అయిన రష్యా, అమెరికా లాంటి దేశాలు మన ఇస్రోను అవహేళన చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇపుడు అదే రష్యా, అమెరికా దేశాలకు చెందిన కీలక ఉపగ్రహాలను నింగిలోకి ప్రవేశ పెట్టే స్థాయికి ఇస్రో చేరుకుంది. ఐదేళ్ల క్రితం వరకు చిన్నచిన్న ఉపగ్రహాలను మాత్రమే ప్రయోగించే సామర్థ్యం ఉన్న ఇస్రో, ఇప్పుడు అత్యంత భారీ ఉపగ్రహాలను సైతం అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సామర్థ్యమున్న రాకెట్‌ను తయారు చేసింది. మరి కొన్ని రోజుల్లో ఈ మహా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో ఇది నూరవది. ఈ సందర్భంగా అత్యంత భారీ రాకెట్‌ను ప్రయోగించనుంది ఇస్రో.



ఇస్రో ప్రస్థానంలో మరో మైలు రాయిని దాటేందుకు కౌంట్ డౌన్ షురూ అయింది. ఎల్‌వీఎం 3 ప్రయోగంతో ఇస్రో సెంచరీ కొట్టనుంది. అమెరికాభారత్ సంయుక్తంగా చేపడుతున్న ప్రయోగం ఇది. ఇస్రో చేపడుతున్న వందో ప్రయోగమే కాకుండా ఇంకా ఈ లాంచ్ ద్వారా ఇస్రో కొత్త రికార్డు కొట్టబోతోంది. శ్రీహరికోట నుంచి ఈ మెగా బాహుబలి రాకెట్ ప్రయోగం జరగనుంది. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో అత్యంత భారీ రాకెట్ మాత్రమే కాదు.. ఇది ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో ఇది నూరవది. ఎల్‌వీఎమ్3 ఎం 6 రాకెట్ ప్రయోగానికి చాలా ప్రత్యేకత ఉంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వద్ద రెండు టన్నుల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే నింగిలోకి ప్రవేశ పెట్టగలిగేది. అంతకంటే బరువైన ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపాలంటే ఫ్రెంచ్ గయా, రష్యా లాంటి దేశాల నుంచి ఆదేశాల సహకారంతో ఉపగ్రహాలను ప్రవేశపెట్టేది ఇస్రో. ఇస్రో ఈ పరిస్థితులను అధిగమించింది. ఎల్‌వీఎం - 03 సరికొత్త వాహక నౌకను తయారు చేసింది.. 4 టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం నింగిలోకి తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన రాకెట్ ను తయారు చేసి సక్సెస్ చేసింది. ఈ రాకెట్ ను బాహుబలి రాకెట్ గా పిలిచేవారు. ఇప్పుడు అంతకు మించి అన్నట్లు ఇంకా చెప్పాలంటే బాహుబలి2 రాకెట్ అన్నట్లు ఎల్‌వీఎం 03 అప్‌గ్రేడ్ అయ్యింది. 6.5 టన్నుల బరువున్న అమెరికాకు చెందిన బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశ పెట్టనుంది. ప్రయోగ సమయం 24 ఉదయం 8.50 గంటలకు ఉంటుందని ఇస్రో అధికారికంగా ప్రకటించింది. టెక్సాస్ కేంద్రంగా పనిచేసే A స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన బ్లూబర్డ్ శ్రేణి ఉపగ్రహం ప్రపంచవ్యాప్తంగా నేరుగా మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను మెరుగ్గా అందించేందుకు ఈ బ్లూ బర్డ్ శాటిలైట్‌ను రూపొందించారు. ఈ ఉపగ్రహం హై బ్యాండ్‌విడ్త్ నెట్‌వర్క్ అందించే సామర్థ్యం కలిగి ఉంటుంది. భూమిపై పనిచేస్తున్న మొబైల్ నెట్‌వర్క్ సేవలకు లైసెన్స్ స్పెక్ట్రమ్ ద్వారా అనుసంధానమై సేవలను విస్తరించేలా ఈ వ్యవస్థ పని చేస్తుంది. అక్టోబరు 19న అమెరికా నుంచి బ్లూబర్డ్6 ఉపగ్రహం శ్రీహరికోటకు చేరి అనుసంధాన పనులు, ఇంధన నింపుదల, తుది తనిఖీల పరిశీలనలు శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తి చేశారు. ఇతర ఉపగ్రహాల కంటే మూడున్నర రెట్లు పెద్దదిగా, సుమారు పది రెట్లు అధిక డేటా సామర్థ్యంతో పనిచేయనుంది. ఇదే రాకెట్ ద్వారా భారత్ చేపట్టనున్న గగన్యాన్ ప్రాజెక్టు ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లనుంది ఇస్రో. ఇస్రో చేపడుతున్న ప్రయోగాల్లో వందవది కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల తోపాటు మాజీ శాస్త్రవేత్తల్లో కూడా ఇస్రో ఘనత అనే గర్వం కనబడుతోంది.

# 'కార్యదర్శుల పనితీరుపై నేనే సమీక్షిస్తా'

( మొదటి పేజీ తరువాయి )

సైతం రూపొందించుకున్నట్లు తెలిపారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ పాలసీలు లేకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడ్డాయన్నారు. ముఖ్యమైన విభాగాలకు పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేసి రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్పష్టమైన విధానాలతో ముందుకెళ్తున్న సందర్భంలో గొప్ప కార్యాచరణ ఇక నుంచి ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. జనవరి 26లోగా అద్దె భవనాల్లోని కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఆదేశించారు.

అమలుకు అధికారుల సహకారం ఉండాలని సీఎం అన్నారు. అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. జనవరి 26లోగా రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వివరాలను సీఎస్‌కు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి జీతాలు, ఈపీఎఫ్,



ఈఎస్ఐ సౌకర్యంపై ఆరా తీశారు. జీతాలు, ఈపీఎఫ్ అందుతున్నాయో లేదో విభాగాధిపతులు పరిశీలించాలని సూచించారు. తెలంగాణలో ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో నిర్వహించి భేటీలో రాజకీయ వ్యూహాలపై కీలక దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి పట్టు సాధించిన తరుణంలోనే.. తదుపరి లక్ష్యమైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు తావు లేకుండా 'క్లీన్ స్వీప్' చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారు. జనవరి 2 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచేలా అసెంబ్లీలో తీర్మానం చేసే అవకాశం ఉంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికల నిర్వహణపై కూడా ఈ సమావేశాల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పట్టు కోసం ఈ ఎన్నికలు పార్టీకి కీలకంగా మారనున్నాయి.

పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్‌లు పార్టీకి క్షేత్రస్థాయిలో బలమైన పునాది అని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో మంత్రులు నియోజకవర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి, వారిని ప్రభుత్వ పథకాల అమలులో భాగస్వాములను చేయాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల్లో కొందరు కొన్ని పొరపాట్లు చేశారని.. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో వాటిని రిపీట్ చేయవద్దని మంత్రులకు సూచించారు. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రతిపక్ష నేత కేసీఆర్ చేస్తున్న విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని మంత్రులకు సూచించారు. ప్రాజెక్టుల పురోగతిని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని భావిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా పరిషత్ పీఠాలను కైవసం చేసుకోవడం ద్వారా గ్రామీణ తెలంగాణపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఇదిలా ఉండగా.. పంచాయతీ రాజ్ చట్టం 2018పై అవగాహన కల్పించేలా తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ రూపొందించిన ' గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపిక ' పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ 292 పేజీల పుస్తకం ద్వారా.. కొత్త ప్రతినిధులకు వారి అధికారాలు, బాధ్యతలపై స్పష్టతనివ్వనున్నారు. ఇది గ్రామీణ స్థాయిలో పాలనను క్రమబద్ధీకరించడమే కాకుండా.. పార్టీ ప్రతినిధులు ప్రజలకు మరింత చేరువయ్యేలా దోహదపడనుంది.

# కేసీఆర్ ఎన్నో కుటుంబాల్లో చిచ్చురగిలించారు

( మొదటి పేజీ తరువాయి )

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు నోటీసులు జారీ చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ణయించడను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌తో ఎన్నో కుటుంబాల్లో చిచ్చురగిలిందన్నారు. రాజకీయ నేతలు చివరకు కన్నకూతురు, అల్లుడి ఫోన్‌లను ట్యాప్ చేయించి ఎస్ఐబీ వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. అదే విధంగా అనేక మంది కాంట్రాక్టర్లు, నేతల్ని బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు తెరతీశారన్నారు. కేవలం నోటీసులు జారీ చేయడం మాత్రమే కాదని, దోషులను కూడా తెల్చాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. సంవత్సరాలకు తరబడి ఎపిసోడ్‌లా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడుస్తుందన్నారు. సిట్ అధికారులకు, ఇతర అధికారులకు ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులకు ఒత్తిడి లేకుండా వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంను కోరారు. దీనివెనకాల ఉన్న సూత్రధారులు, పాత్ర దారుల్ని చట్టం ముందు ఉంచాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

జూన్ 2024లో తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు సాధారణ పోలీస్ విచారణగా సాగుతున్న ఈ కేసును మరింత లోతుగా, పారదర్శకంగా విచారించేందుకు సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ కేసును హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. అయితే, దర్యాప్తులో వేగం తగ్గడం, కీలక సూత్రధారులను పట్టుకోవడంలో జాప్యం జరగడంపై ప్రభుత్వం అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో కేవలం కొంతమంది అధికారుల అరెస్టుతోనే ప్రక్రియ ఆగిపోయిందని, అసలైన రాజకీయ కోణాన్ని వెలికితీయడంలో ఇప్పటివరకు జరిగిన విచారణ సరిపోలేదని భావించిన సర్కార్, ఈ బాధ్యతను సజ్జనార్‌కు అప్పగించింది.

తాజాగా నియమితులైన సిట్ ఫోన్ ట్యాపింగ్ ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయి? దీని వెనుక ఉన్న రాజకీయ పెద్దలెవరు? అనే కోణంలో సిట్ విచారణ జరుపుతుందని భావిస్తున్నారు. నిబం



ధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల సహాయంతో ఇజ్రాయెల్ వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకున్న పరికరాలను ఎలా వాడారు? అనేది నిగ్గు తేల్చనుంది. ఎస్ఐబీ కార్యాలయంలో సాక్ష్యాలను మాయం చేసేందుకు ధ్వంసం చేసిన కంప్యూటర్లు, హార్డ్ డిస్క్‌ల నుంచి డేటాను రీట్రీవ్ చేయడంపై దృష్టి పెట్టనుంది. హవాలా మార్గాల్లో నగదు రవాణాకు మరియు ఎన్నికల సమయంలో ప్రతిపక్షాల ఫోన్లను ట్రాక్ చేయడానికి ఈ వ్యవస్థను ఎలా ఉపయోగించుకున్నారో సిట్ ఆధారాలు సేకరిస్తుంది.

వివాదాస్పద, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో సీనియర్ అధికారి వీసీ సజ్జనార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. టెక్నాలజీపై అవగాహన ఉండటంతో పాటు, కఠినమైన అధికారిగా ఆయనకున్న ఇమేజ్ ఈ కేసులో బాధితులకు నమ్మకాన్ని కలిగిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆయనకు సహకరించేందుకు మరికొందరు దక్షత కలిగిన అధికారులను కూడా ఈ బృందంలో చేర్చారు. నిందితులను అరెస్టు చేసి చాలా రోజులు జైల్లో పెట్టారు. ప్రభాకర్ రావును అమెరికా నుంచి రప్పించి ప్రశ్నించారు. అయితే ఈ కేసులో ఆధారాలేమీ లభించడండ లేదని తెలుస్తోంది. అందుకే సజ్జనార్ రంగంలోకి దింపారని భావిస్తున్నారు. సిట్ రంగంలోకి దిగిన తర్వాత ఈ కేసులో కీలకమైన మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడిగా ఫోన్ ట్యాపింగ్ చేశారని అప్పటి విపక్ష నేతలు రేవంత్ రెడ్డి, బండి సంజయ్ సహా చాలా మంది ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. ఇంటలిజెన్స్ విభాగంలో అత్యంత సున్నితమైన డేటా కనిపించుకండా పోవడంతో విచారణ చేపట్టారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చింది. కానీ ఆధారాలు సేకరించడంలో పోలీసులు సక్సెస్ లేకపోవడంతో సిట్ కు కేసును అప్పగించాలని చాలా ఆలస్యంగా నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# ఎక్కడ దాక్కున్నా తాటతీస్తాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

'లీకులు కొట్టినా.. ఎన్ని కేసులు పెట్టినా.. రేవంత్ రెడ్డిని వదిలే ప్రసక్తే లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అసెంబ్లీ అయిపోయిన సాయంత్రమే రేవంత్ నాకు నోటీసు ఇవ్వమన్నాడట. రాష్ట్రం తెచ్చినోళ్లం.. త్యాగాల చరిత్ర మాది. రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్ళకు భయపడం. ఇంకా గట్టిగా పనిచేస్తాం' అని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. ఎక్స్‌ట్రాలు చేస్తోన్న పోలీసులు పేర్లు రాసుకుంటున్నామని.. వదిలిపెట్టమని హెచ్చరించారు. రూల్ బుక్, కాఖీ బుక్కు కొందరికేనా? అని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. 'రిటైర్ అయినా.. విదేశాల్లో ఉన్నా.. డిప్యూటేషన్‌పై సెంట్రల్ సర్వీస్ కు పోయినా.. అతి చేస్తోన్న పోలీస్ అధికారులను గుంజుకొస్తాం. కాఖీ పుస్తకం ఎవరి కోసమో.. డీజీపీ శివధర్ రెడ్డి చెప్పాలి' అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లా సర్జాపూర్ లో ఓటేయలేదని ఇల్లు కూలగొడితే.. కనీసం ఫిర్యాదు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇదేనా పోలీసులు పనితీరు అని డీజీపీ శివధర్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 'ఆరోగ్య భద్రత లక్షకు కుదించారని కానిస్టేబుల్స్ కు నా దగ్గరకొచ్చి కళ్ల నీళ్లు పెట్టుకున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి కానిస్టేబుల్స్ అలవెన్స్‌లు, టీఏ, డీఏలపై దృష్టి పెట్టాలి' అని హరీశ్ రావు సూచించారు. 'అసెంబ్లీలో మా గొంతు నొక్కడం.. మైక్ కట్ చేయవద్దు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేల్చుతారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్ పార్టీకి ఇస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వం భయపడుతుంది. అవకాశం ఇస్తే అసెంబ్లీలో రేవంత్ రెడ్డి బట్టలు విప్పుతాం' అని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. బాంబే బ్రోకర్‌ను పెట్టి అప్పులు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేని స్పష్టం చేశారు. 'ఒక్క కేసులోనే రేవంత్ రూ.180 కోట్లు కమీషన్ ఇచ్చాడు. బ్రోకర్ సలహాలతో రేవంత్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. బ్రోకర్ సూచనలతోనే జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేస్తున్నారు. బ్రోకర్‌లను పెట్టి ఆస్తులను తాకట్టు పెట్టి అధిక వడ్డీకి అప్పులు తెస్తున్నారు. కృష్ణా నదీ జాలాల్లో కాంగ్రెస్ సర్కార్ వాడిన నీటి వాడకం 28.49 శాతం మాత్రమే' అని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. 'సమస్యలు, వివాదాలను డైవర్ట్ చేయటంలో మొనగాడు. కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు ఒక్కదానికి కూడా రేవంత్ రెడ్డి సమాధానం ఇవ్వలేదు. ప్రభుత్వం ఇరుకున పడిన ప్రతిసారీ.. ఒక లీక్ ఇస్తున్నారు. ఇందులో భాగంగానే ఫార్ములా ఈ రేస్.. ఫోన్ ట్యాపింగ్ కేసు' అని మాజీ మంత్రి హరీశ్ రావు వివరించారు. అసెంబ్లీ అయిపోగానే .. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనకు నోటీసులు ఇస్తారట.. ఇది డైవర్ట్ కోసమేనని ప్రకటించారు. 'బీఆర్ఎస్ పార్టీని తిట్టడం కోసమే అసెంబ్లీ సమావేశాలు. కాంగ్రెస్ సర్కార్ వేస్తోన్న సిట్ పెద్ద జోక్. ఒకరిద్దరు పోలీస్ అధికారులు పోస్టింగ్‌ల కోసం అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. రేవంత్ మెప్పు కోసం.. అక్రమ కేసులు పెడుతోన్న వారికి హెచ్చరిక. ఏపీలో సీనియర్ పోలీస్ అధికారులకు పట్టిన గతే మీకు పడుతుంది. రేవంత్ నాపై అక్రమ కేసులు పెడుతున్నాడు' అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.



'ప్రజా సమస్యలు పట్టించుకోరు కానీ ఎంతసేపు ఎవరికీ నోటీసులు ఇవ్వాలి అని చూస్తారు. రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడితే దానిపైన ఉన్న ప్రేమ ఒకమాట దళిత బిడ్డ చనిపోతే దాని మీద ప్రేమ లేదా? డీజీపీ' అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. 'కానిస్టేబుల్, హోంగార్డులు సమస్యలు పట్టించుకోరు, వారి భద్రత చూడరు. ఫుడ్ పాయిజన్ అయ్యే ఆసుపత్రులు అడ్మిట్ అయితే పాతయించుకోరు. నేను పోయి చూసి వచ్చిన తరవాత ప్రభుత్వం కదిలింది. హైదరాబాద్ నగరంలో కూడా ఫుడ్ పాయిజన్ సంఘటనల జరుగుతున్నాయి. చట్టాన్ని అతిక్రమించి పని చేసే అధికారులు రిటైర్మెంట్ అయినా, విదేశాలు ఉన్న పట్టుకొస్తాం' అని పోలీసులకు మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. చట్టబద్ధంగా పని చేయాలని హితవు పలికారు.

# కేసీఆర్ పాలనలో ఇరిగేషన్‌కు చీకటి రోజులు

( మొదటి పేజీ తరువాయి )

మంత్రి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో ఖర్చు చేస్తున్న ప్రతి పైసాకు లెక్క చెబుతామని, చరిత్రలో నిలిచిపోయేలా ఇరిగేషన్ శాఖను తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తమ పదవీ కాలం ముగిసేలోపు పెండింగ్‌లో ఉన్న అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ నిబంధనల విషయంలో అప్పుడు బీఆర్ఎస్ పెట్టిన నిబంధనలే ఇప్పుడు తమకు వర్తిస్తాయని, నీళ్లు, పనులు ఆంధ్రకు ఇచ్చామని బీఆర్ఎస్ సభలు పెట్టి అబద్ధపు ప్రచారాలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో కేసీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే 'పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో తెలంగాణకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి చేస్తున్న ద్రోహం, తలపెట్టిన దుర్మార్గం.. అన్యాయం గురించి చాలా మందికి తెలియదు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత దారుణ వివక్షకు గురైన జిల్లా పాత మహబూబ్‌నగర్. వనరులు లేక కాదు.. వసతులు లేక కాదు. కృష్ణా నది ప్రవేశించేదే మహబూబ్‌నగర్ జిల్లాలో. ఈ జిల్లాలో అత్యధికంగా 308 కిలో మీటర్ల దూరం కృష్ణానది పారుతుంది. అయినా 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, ఆ తర్వాత 20 ఏండ్లు పాలించిన తెలుగుదేశం పార్టీ పాలమూరుకు తీరని అన్యాయం చేసినయ్. అప్పర్ కృష్ణా, భీమా, తుంగభద్ర ఎడమకాలువ ప్రాజెక్టు ద్వారా 174 టీఎంసీల నీళ్లు పాలమూరు జిల్లాకు రావాల్సి ఉండె అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయడమే తెలంగాణ పాలిట పెనుశాపమైంది. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్రాతి తీవ్రమైన అన్యాయం జరిగింది. స్టేట్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ (ఎస్ఆర్‌సీ)లో ప్రతిపాదించి, ఇప్పటికే పనులు జరుగుతున్న ప్రాజెక్టులను మార్చకూడదని, వాటిని తప్పనిసరిగా కొనసాగించాలని చట్టం ఉన్నా వాటన్నింటిని పక్కన పెట్టింద్రు. దేవునూరు, ఇచ్చంపల్లి ఇట్ల అనేక ప్రాజెక్టులను రద్దు చేసింద్రు. మహబూబ్‌నగర్‌కు ఇచ్చే పాలమూరు ఎత్తిపోతల పథకం కొత్త స్కీం కాదు. గతంలోనే 174 టీఎంసీల నీళ్లతో ప్రాజెక్టులకు రూపకల్పన జరిగింది. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ వస్తే కూడా ఆ ట్రిబ్యునల్‌ను కలిసి చాలా ప్రయత్నాలు చేసినం. ఉద్యమ సమయంలో ఉపన్యాసాలు, జల సాధన ఉద్యమ సందర్భంలో క్యాసెట్లు, కరపత్రాలు, పోస్టర్ల రూపంలో చాలా రకాలుగా మా గొంతు వినిపించినం. అయితే ట్రిబ్యునల్ అనేది రాష్ట్రాల మధ్య పంచాయితీలు తీరుస్తది. కానీ ఒక రాష్ట్రంలోపల ప్రాంతాల మధ్య వివాదాలను పట్టించుకోలేదని విమర్శించారు.



## జాతీయ స్థాయిలో రాణించిన బత్తుల సుమంత్ అంతర్జాతీయ యువ క్రీడలకు ఎంపిక

**ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు**



**పాల్వంచ, విశాలభారతి:** పాల్వంచ పట్టణంలోని జయమ్మ కాలనీలో నివసిస్తున్న బత్తుల సుమంత్ (తండ్రి నర్సింహరావు, తల్లి ప్రమీల) ప్రస్తుతం కె.ఎల్. ఆర్. కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతూ క్రీడల్లో అతంత్య ప్రతిభ కనబరుస్తున్నాడు. తండ్రి రోజువారీ కూలీగా, తల్లి మున్సిపాలిటీ శుభ్రత విభాగంలో కార్మికురాలిగా పనిచేస్తున్నారు. సుమంత్ షాట్పుట్, జావెలిన్ త్రో క్రీడల్లో ప్రత్యేక ప్రతిభ ఉంది. అతనికి TJLSS సేవ సంస్థ వారి ప్రోత్సహంతో. సి ఈ ఓ క్యాంపస్, సోషల్ వెల్ఫేర్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ మల్లేశ్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతున్నాడు. టీ జె ఎల్ ఎస్ ఎస్ సంస్థ, మరియు కొంత కేటీపీఎస్ ఉద్యోగులు మరియు ఇతర స్పాన్సర్ల సహకారంతో సుమంత్ గోవాలో జరిగిన జాతీయ స్థాయి షాట్పుట్ పోటీల్లో పాల్గొని, నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (నేషనల్ లెవెల్ యూత్ స్పోర్ట్స్ మరియు ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా) నిర్వహించిన పోటీల్లో సిల్వర్ మెడల్ రజత పతకం సాధించాడు. ఈ విజయంతో అతను ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్ షిప్ 2026కు ఎంపికయ్యాడు. ఈ పోటీలు 2025 డిసెంబర్ 30 నుండి 2026 జనవరి 3 వరకు నేపాల్లో జరగనున్నాయి. అయితే అతని తల్లిదండ్రులు పేదవారు రోజు వారి కూలీలు కావడంతో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి కావలసిన ఆర్థిక సహాయం అందించలేకపోతున్నారు. ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.కాబట్టి సుమంత్ అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రతిష్ఠ తీసుకురావడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాకుండా, సుమంత్ తన క్రీడా ప్రతిభను మరింత మెరుగుపరచుకోవడానికి స్థానిక మరియు జాతీయ స్థాయిల్లో మరిన్ని పోటీల్లో పాల్గొనాలని ఉద్దేశ్యంతో ఉన్నాడు. అతని శిక్షణకు కావలసిన ఆధునిక సౌకర్యాలు మరియు సరైన పోషణ అందించడంలో సహకారం అవసరం. సుమంత్, ప్రోత్సాహకులుగా నిలవడానికి, స్థానిక సంస్థలు, క్రీడా సంఘాలు మరియు వ్యక్తిగత దాతలు ముందుకు రావాలని కోరుతున్నారు. ఈ సహకారం ద్వారా అతను తన లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడుతుంది. తెలియజేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**దాతృత్వం చాటుకున్నా వినోద్ స్వామి**



**విశాలభారతి, మర్పల్లి:** తన కుమార్తె పుట్టిన సంతోషాన్ని కేవలం తన కుటుంబానికే పరిమితం కాకూడదని భావించి, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగుల కోసం స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో తన కూతురు జన్మించడంతో ఆసుపత్రికి ఏదైనా చేయాలని ఉద్దేశంతో మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్, మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రాములు యాదవ్, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. సాధారణంగా బిడ్డ పుట్టినప్పుడు విందులు, వినోదాలు చేసుకోవడం సహజమే కానీ దీనికి భిన్నంగా ఆలోచన చేసి వినోద్ స్వామి మాత్రం తన కుమార్తె పుట్టిన జ్ఞాపకం పదికాలాల పాటు నిలిచిపోయేలా ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వందలాది మంది పేద రోగులు, వారి సహాయకులు వస్తుంటారు. స్వచ్ఛమైన తాగునీరు దొరకక ఇబ్బంది పడే రోగులకు, వారి బంధువులకు ఈ ప్లాంట్ ఎంతో ఊరటనివ్వనుంది. వినోద్ స్వామి చేసిన ఈ పనిని స్థానిక ప్రజా ప్రతినిధులు,ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజలు అభినందించారు. సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీను,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ సాగర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖలీముద్దీన్, సలీం, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శివ్వంపేట మండలంలో కొలువుదీరిన నూతన సర్పంచులు

**గ్రామపంచాయతీల్లో పాలకమండలి ప్రమాణ స్వీకారం**

**చట్టం న్యూస్ శివ్వంపేట :** ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గ్రామపంచాయతీల్లో కొలువుదీరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల్లో పాలకమండలి సభ్యులతో కలిసి అధికారికంగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచులు తమ పదవి బాధ్యతలను స్వీకరించారు. అల్లిపూర్‌లో పిట్ల కుమార్, కొత్తపేటలో నిగడబోయిన రాములు, లింగోజిగూడలో బాసంపల్లి అమృత, పిల్లుట్లలో బుర్ర మురళి గౌడ్, రత్నాపూర్‌లో కడెంగారి ఆంజనేయులు, తిమ్మాపూర్‌లో గుణంగారి రాజు, చిన్న గొట్టిముక్కలలో సింగేపల్లి నారాయణరావు, టీ.దేవమ్మగూడెంలో లకావత్ తేజస్విని, చెన్నాపూర్‌లో ఆకుల కొమురయ్య, పెద్ద గొట్టిముక్కలలో మోకాళ్ల నవీన్, గోమారంలో కుమ్మరి హైమావతి, బిజిలీపూర్‌లో కుక్కల పెంటమ్మ, గంగాయపల్లిలో సాయిలు, దొంతిలో మౌనిక, గుండ్లపల్లిలో మమత యాదవ్, కొంతంపల్లిలో చింతల విజయ వెంకటరామిరెడ్డి, దంతాన్‌పల్లిలో గజేంద్రుల మమత, పోతులబోగూడలో పుష్ప, పాంబండలో నాయిని సమతారెడ్డి, భీమ్లా తండాలో లక్ష్మీ దుర్గ, ఉసిరికపల్లిలో నవారు సుజాతరెడ్డి, ఏదుల్లాపూర్‌లో కల్లూరి హనుమంతరావు, మాగ్దూంపూర్ లో సోము కృష్ణవేణి, చెందిలో గైనబైటి ప్రవీణ్ గౌడ్, శివంపేటలో రాజీపేట వెంకటేశ్వర్, గూడూరులో బ్యాగరి నర్సయ్య, సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు.సర్పంచులతో పాటు ఉపసర్పంచులు, వార్డు సభ్యులతో ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాలను రంగులు, పూలతో సుందరంగా ముస్తాబు చేశారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని నూతన సర్పంచులు ఈ సందర్భంగా తెలిపారు.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్!




( మొదటి పేజీ తరువాయి )

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు అరెస్టై బెయిల్ మీద విడుదలయ్యారు. మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు విదేశాల్లో ఉండటంతో ఆయనను రప్పించేందుకు ప్రభుత్వం 'రెడ్ కార్నర్' నోటీసులు జారీ చేయడంతో ఆయన భారత్ కు వచ్చి విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారేందుకు కొందరు అధికారులు సిద్ధమైనట్లు ఇటీవల ప్రచారం జరిగింది. దీంతో గత ప్రభుత్వంలోని రాజకీయ పెద్దలకు ఈ కేసుతో ఉన్న సంబంధంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు సైతం ఈ కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది.

ఈ కేసులో భాగంగా తాజాగా తెలంగాణ మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌తో పాటు మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ నవీన్ చంద్‌లను సీపీ సజ్జనార్ ఆధ్వర్యంలోని నూతన సిట్ అధికారులు మరోసారి విచారించారు. వీరంతా.. ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేసిన సమయంలో రివ్యూ కమిటీలో ఉన్నారు. దీంతో అనుబంధ ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకుగాను సిట్ అధికారులు వీరిని మరోసారి ప్రశ్నించినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభాకర్ రావును రెండోసారి కస్టోడియల్ విచారణ జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరోసారి సోమేష్‌కుమార్, నవీన్ చంద్‌లను విచారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. సోమేష్ కుమార్, నవీన్ చంద్ ఇద్దరూ.. గతంలో కేసీఆర్ హయాంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా సిట్ అధికారులు.. ఈ ఇద్దరు అధికారులను అనేక కోణాల్లో ప్రశ్నించారు.

ముఖ్యంగా, ప్రభాకర్ రావును ఎస్ఐబీ ఓఎస్డీగా ఎలా నియమించారని సోమేష్‌కుమార్‌ను అడిగినట్లు తెలిసింది. అలాగే, నవీన్ చంద్ హయాంలోనే ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేశారు. దీంతో.. ప్రభాకర్ రావు ఎవరెవరి నంబర్లను ట్యాప్ చేశారనే దానిపై నవీన్ చంద్‌ను విచారించినట్లు సమాచారం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. డిసెంబర్ 25తో ప్రభాకర్ రావు కస్టడీ ముగియనుంది. మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో.. సిట్ అధికారులు కస్టోడియల్ విచారణను వేగవంతం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రభాకర్ రావు నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు ఈ విచారణలు దోహదపడతాయని భావిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ కేసులో మరిన్ని అరెస్టులు కూడా ఉండవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు సంబంధించి.. ప్రభుత్వం.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసింది. ఈ బృందం వైడ్ యాంగిల్ ఎంక్వైరీ చేపట్టింది. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని సజ్జనార్ ఆదేశించారు. కేసుతో సంబంధం ఉన్న అందర్నీ ప్రశ్నించాలన్నారు. దీంతో త్వరలోనే మరోసారి పలువురు రాజకీయ నాయకులను విచారించనున్నారు.

## ప్రజల ప్రాణాలపై పాలకుల రహదారి రాజకీయం!

**కాంట్రాక్టర్ల లాభాల కోసం హయత్‌నగర్‌లో సాగుతున్న ప్రభుత్వ మృత్యు ప్రయోగం**

**విశాలభారతి, అబ్దుల్లాపూర్ మెట్ :**




జాతీయ రహదారి విస్తరణ పేరుతో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం హయత్‌నగర్‌లో మాత్రం ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్న రక్తపాతంగా మారింది. కోట్ల రూపాయల కాంట్రాక్టులు, రంగుల ఫ్లెక్సీలు, గొప్ప హామీల మధ్య... రోడ్లపై మాత్రం అమాయకుల మృతదేహాలే సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఇది అభివృద్ధి కాదు ప్రభుత్వమే సృష్టించిన మృత్యుపథకం అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హయత్‌నగర్ డిపో నుంచి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు అర్ధాంతరంగా వదిలేయడం, భద్రతా ప్రమాణాలను పూర్తిగా పక్కనపెట్టడం, ప్రజల ప్రాణాలపై కనీస బాధ్యత తీసుకోకపోవడం —— ఇవన్నీ ప్రభుత్వం, అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్ల మధ్య ఉన్న కుమ్మక్కును బయటపెడుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భాగ్యలత నుంచి హయత్‌నగర్ వరకు ఒక్క ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కూడా లేకపోవడం ఈ పాలనలో ప్రజల ప్రాణాల విలువ ఎంత శూన్యమైందో చెప్పే ఘోర ఉదాహరణ. రోడ్డు దాటే క్రమంలో ఓ మెడికల్ విద్యార్థిని ప్రాణాలు కోల్పోయిన ఘటన కూడా పాలకుల గుండెలను కదిలించలేకపోయింది. ప్రశ్న ఒక్కటే... ఎన్ని శవాలు పడితే ప్రభుత్వం మేల్కొంటుంది? సూర్యనగర్, ఆర్టీసీ కాలనీ, ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు లేకుండానే ప్రధాన రహదారిని ప్రారంభించడం కాంట్రాక్టర్ల లాభాల కోసం ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టడమేనని ప్రజలు మండిపడుతున్నారు. కాలనీ రోడ్లకు బీటీ లింక్‌లు లేకపోవడం వల్ల వాహనాలు అకస్మాత్తుగా జాతీయ రహదారిపైకి దూసుకెళ్తూ ప్రమాదాలు సృష్టిస్తున్నా, అధికారులు మాత్రం చూపు తిప్పుకుంటున్నారు.వర్షాకాలంలో పూర్తిగా ధ్వంసమైన హయత్‌నగర్-ఇంజాపూర్ రోడ్డును నెలల తరబడి పట్టించుకోకపోవడం ఈ ప్రభుత్వ పాలన ప్రజావ్యతిరేకతకు మరో నిదర్శనంగా మారింది. ప్రజలు గోతుల్లో, బురదలో ప్రయాణం చేస్తుంటే పాలకులు మాత్రం ఫైళ్లతో, ఫొటోలతో, ఫేక్ అభివృద్ధితో కాలం గడుపుతున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పాలక నిర్లక్ష్యానికి నిరసనగా వందలాది మంది కాలనీవాసులతో కలిసి రోడ్డెక్కిన హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి ప్రభుత్వాన్ని నేరుగా నిలదీశారు. "కాంట్రాక్టర్లకు కోట్లు... అధికారులకు కమీషన్లు... ప్రజలకు మాత్రం చావు! ఇదే మీ అభివృద్ధా?" అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సర్వీస్ రోడ్లు, సురక్షిత క్రాసింగ్‌లు, బీటీ లింక్ రోడ్లు తక్షణమే నిర్మించకపోతే, హయత్‌నగర్‌లో చెలరేగుతున్న ఆగ్రహం రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. ఈ నిరసనలో మహిళలు, యువకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని "రోడ్లు కావాలి... పాలకుల నిర్లక్ష్యం కాదు!" "అభివృద్ధి పేరుతో హత్యలు ఆపాలి!" అంటూ గళమెత్తారు.ఈ కార్యక్రమం లో రంగా రెడ్డి జిల్లా అర్బన్ మాజీ అధ్యక్షులు సామ రంగా రెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ , బండారి భాస్కర్ గౌడ్, ప్రేమ్,మోహన్ రెడ్డి వివిధ కాలనీల ప్రజలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ చెక్ పవర్ పై స్పందించిన మంత్రి సీతక్క చెక్ పవర్ రద్దు అవాస్తవం



**చట్టం ప్రతినిధి కామారెడ్డి ;** ఉప సర్పంచ్ ల చెక్ పవర్ రద్దు అంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రభుత్వం అలాంటి నిర్ణయం ఏదీ తీసుకోలేదని వెల్లడించారు. తప్పుడు వార్తలు నమ్మవద్దని కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుదన్నారు. దీంతో సీతక్క ప్రకటన పై ఉప సర్పంచులు ఊపిరి పీల్చుకున్నారు.

## పోచారం నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**పోచారం సురేందర్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వైభవంగా నిర్వహణ**



**చట్టం న్యూస్ మోస్రా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోచారం నివాసంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని పోచారం సురేందర్ రెడ్డి దంపతులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి శ్రీ మదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు మరియు శ్రీ మాధవనంద సరస్వతి స్వామివారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు నిర్విరామంగా కొనసాగాయి. పోచారం నివాసంలో ప్రత్యేకంగా మండపం ఏర్పాటు చేసి, రంగురంగుల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలు, నెయ్యి, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి భక్తులను పులకరింపజేశారు. భజన బృందం ఆలపించిన అయ్యప్ప కీర్తనలతో పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా పోచారం శంభురెడ్డి, పోచారం కుటుంబ సభ్యులు, నియోజకవర్గ అధికారులు, ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో అయ్యప్ప గురుస్వాములు, స్వాములు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా పడిపూజకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ చేశారు. శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు బాన్సువాడ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థించారు.

## సన్మాన సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మాజీ శాసనసభ్యులు నారాయణరావు పటేల్**



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలోని హరియాలి ఫంక్షన్ హాల్లో,ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లకు సన్మాన సమావేశం 26 తేదీన శుక్రవారం ఉదయం 11 గంటలకు కలదు ఈ సన్మాన సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు కావున నియోజకవర్గంలోని మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, ఆత్మ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ఏఎంసీ చైర్మన్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ పిఎసిఎస్, చైర్మన్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చి ఈ సన్మాన సమావేశాన్ని విజయవంతం చేయగలరని నారాయణ రావు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రిస్మస్ వేడుకలకు 500 మందితో పటిష్ట బందోబస్తు

- **కమాండ్ కంట్రోల్ ఏర్పాటు, సీసీ కెమెరాల ద్వారా నిఘా**
- **ఆకతాయిలపై షీ టీం, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా**
- **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**



**చట్టం మెదక్ ప్రతినిధి :** క్రిస్మస్ వేడుకల సందర్భంగా మెదక్‌లోని ప్రసిద్ధ మెదక్ చర్చ్‌ను భారీ సంఖ్యలో భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. పోలీస్ సిబ్బందిని 4 సెక్టార్‌లుగా, మూడు షిఫ్ట్ లుగా విభజించి, నిరంతర పర్యవేక్షణలో మొత్తం 496 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు విధులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందులో డీఎస్పీలు - 4,సీఐలు - 12,ఎస్సైలు - 47,ఏఎస్సైలు - 31,హెడ్ కానిస్టేబుళ్లు - 46,పోలీస్ కానిస్టేబుళ్లు - 185,హోంగార్డులు - 87, 3క్యూఆర్టీ బృందాలు - 51 మంది, 3 రోప్ పార్టీలు - 33 మంది ఉన్నట్లు తెలిపారు.ఈ బందోబస్తును కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపకుండా, పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లోనే నిలపాలని సూచించారు. అలాగే తమతో తీసుకువచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి విలువైన వస్తువులు ఇవ్వకూడదని సూచించారు.జాతరలో ఆకతాయిల నియంత్రణ కోసం షీ టీమ్‌లు, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా చిన్నారులు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. భద్రతలో భాగంగా బీడీ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు మోహరించామని, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. చివరగా జిల్లా ప్రజలకు ఎస్పీ. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

## విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు

- **సహోద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలి**
- **విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమన్వయం ముఖ్యం: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా పోలీస్ కార్యాలయంలో (DPO) పనిచేస్తున్న వివిధ విభాగాల పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా సమావేశమై 'దిశానిర్దేశం' చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి విభాగం పనితీరును, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను (Files) ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధించి పలు కీలక సూచనలు మరియు సలహాలు అందించారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది అత్యంత ప్రధానమని, ప్రతి అధికారి సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని, సహోద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలని సూచించారు.ముఖ్యంగా, నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండటానికి పనిని ప్రణాళికాబద్ధంగా విభజించుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, విధుల్లో పారదర్శకతను పెంచాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహవంతమైన వాతావరణంలో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆమె ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యలయం లోని వివిధ విభాగాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, ఏఓ ఖాజా మోహినోద్దీన్, ఆర్ఐ దేవిడ్ విజయ్ కుమార్ ,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి ప్రతినిధి, విశాలభారతి:** కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఏరు రివర్ ఫెస్టివల్‌లో భాగంగా మంగళవారం ఆళ్ల పల్లి మండలం రాయపాడు గ్రామం నుండి మొతల గూడెం వరకు కిన్నెరసాని రివర్ వాక్ కార్యక్రమాన్ని విజజయవంతంగా నిర్వహించారు. ఉదయం 8.00 గంటలకు ప్రారంభమైన ఈ రివర్ వాక్‌లో యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని, కిన్నెరసాని నది పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, నదుల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, యువతతో కలిసి రివర్ వాక్‌లో పాల్గొని వారితో మమేకమయ్యారు. నది తీర ప్రాంతాల వెంట సాగిన ఈ వాక్ సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలు, కిన్నెరసాని నది పరిసర ప్రాంతాల సహజ సంపద, అలాగే జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను యువతకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతాలు, నదులు, జలపాతాలు, ప్రకృతి వనరులు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలను యువతకు వివరిస్తూ రివర్ వాక్ కార్యక్రమం ముందుకు సాగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కిన్నెరసాని నది జిల్లా జీవనాధారంగా ఉండటంతో పాటు పర్యావరణ సమతుల్యతకు కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నది చుట్టూ ఉన్న పచ్చని అడవులు, సహజ వనరులు, జీవ వైవిధ్యం భవిష్యత్ తరాలకు కాపాడాల్సిన అమూల్యమైన సంపద అని తెలిపారు. ఈ ప్రకృతి సౌందర్యాన్ని సంరక్షించుకుంటూనే దేశ విదేశాలకు పరిచయం చేస్తే జిల్లాలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఏరు రివర్ ఫెస్టివల్ ప్రధాన లక్ష్యం జిల్లాలోని నదుల, పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రవాణా, స్థానిక ఉత్పత్తుల విక్రయాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వివరించారు.

యువత సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా కిన్నెరసాని నది ప్రకృతి అందాలు, జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి తెలియజేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫోటోగ్రఫీ, వీడియోలు, డాక్యుమెంటరీలు, రీల్స్, బ్లాగుల ద్వారా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కృషి చేయాలని సూచించారు. అదే సమయంలో నదులను కాలుష్యరహితంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, స్థానిక అల్లపల్లి మండల ఎంపీడీవో శ్రీను, తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంఈఓ సంతా రావు, కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ చిన్న పాపయ్య, పంచాయతే సెక్రెటరీ వరుణ్, టి ఎన్జీవోస్ ఉద్యోగ సంఘాల నాయకులు భార్గవ్ చైతన్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహిధర్, నాగేంద్ర, ఆర్చెరీ కోచ్ కల్యాణ్, సైకిలింగ్ నాగేశ్వర రావు, ఉదయ్ కుమార్, టైక్వాండో రమేశ్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్థానిక యువత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నట్టల మందు గొర్రెల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలి

- **సర్పంచ్ బల్లూరి స్నేహ దుర్గయ్య**



**కోదాడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెల నట్టల మందును గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గణపవరం గ్రామ నూతన సర్పంచ్ బల్లూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గడ్డం మొగిలి ఇంటి వద్ద ప్రాంతీయ పశువైద్యశాల డాక్టర్ దుగ్యాల శేషగిరి బృందం సే గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను త్రాగించే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మొక్క నాటి పరిపాలన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నర్సరీలను పరిశీలించారు పాఠశాలలో మధ్యాహ్న భోజన అన్నాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి నాలుగు దఫాలు జీవాల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల వేస్తారు కావున గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు డబ్బులకు మందులు కొనుక్కొచ్చి నష్టపోవద్దని ప్రభుత్వం అందించిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**కోదాడ, విశాలభారతి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గుడిబండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబ సభ్యులైనా తల్లి మరియు సోదరిలకు మానవత్వ దృక్పథంతో గుడిబండ గ్రామంలోనీ పోలీసు శాఖ చెందిన వివిధ హోదాలలో ఉన్నటు వంటి అధికారులు ఆర్థిక సహాయం చేశారు. అయన కుటుంబానికి హార్థిక ఆసరా కల్పించేందుకు రూ, 65000/ లను స్వచ్ఛందంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ నగదును గ్రామ మొట్ట మొదటి ఎస్సై (రిటైర్డ్) పులి. వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమారి, షైక్ మదర్ సాబ్, కాలేతిర్పి తిరుపయ్య, ఊదర వెంకటరత్నం వారి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్ ఎస్సైపులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామములోనీ పోలీసు డిపార్ట్మెంట్ వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపద వచ్చిన, అవసరం ఉన్న ఎల్లావేళ్ళా గ్రామ పోలీసు అధికారులు అందరూ కలిసి కట్టుగా ఉండి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా సత్యనారాయణ రెడ్డి పదవీ విరమణ సభ



**మోయినాబాద్, విశాలభారతి:** ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజ ప్రక్రియ అయినప్పటికీ, ఉద్యోగ జీవనకాలంలో నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు, విద్యార్థులకు సేవలందించినప్పుడే ఉద్యోగికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అందాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా అందాపూర్ సమీపంలోని రక్తమైసమ్మ దేవాలయం వద్ద ఉన్న కేఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, విశ్వకర్మ మండల గౌరవ అధ్యక్షులు వడ్ల నరసింహాచార్యులు, గ్రామ సర్పంచ్ మధ్యపాగ కృష్ణ పాల్గొని సత్యనారాయణ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు, విద్యార్థులకు నిస్వార్థంగా సేవలందించినప్పుడే వారి సేవలను సమాజం గుర్తించి, పదవీ విరమణ సమయంలో గౌరవిస్తుందని పేర్కొన్నారు. ప్రజల అభినందనలు, అభిమానమే ఉద్యోగికి నిజమైన సంపద అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక అరుణ్ గౌడ్, కాడుమూరి ఆనందు, వడ్ల రవీందర్ చారి, రంగారెడ్డి జిల్లా పీఆర్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, మండల అధ్యక్షులు బంద్ అయ్యా, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల నాయకులు, అందాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అక్రమార్కులకు చెక్

- **మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచి పెద్ది కృష్ణమూర్తి గౌడ్**



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం,దేవరుప్పుల గ్రామ సర్పంచ్ గా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ నిన్న సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సంగతి అందరికీ తెలిసిందే.ప్రమాణ స్వీకారం చేసిన తొలిరోజే దేవరుప్పుల గ్రామ పరిధిలో ఉన్న వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేసే అక్రమార్కులకు చెక్ పెట్టాడు. దేవరుప్పుల గ్రామం,దాదాసాహెబ్ కాలనీ పరిధిలో ఉన్న వ దారిలో జేసిబితో కందకాన్ని త్రవ్వించారు.వారి వెంట వార్డు సభ్యులు,యూత్ నాయకులున్నారు.

## నూతన బ్యాంకు ఏర్పాటుకై ఆర్‌బిఐ ఎజిఎమ్ గోమతికి వినతి పత్రం

- **నూతన సర్పంచ్ మైదం జోగేశ్వర్**



**దేవరపుల, విశాలభారతి:** మండలం చిన్నమదూరు గ్రామంలో నూతన బ్యాంకు ఏర్పాటు చేయాలని అందుకు తగ్గ అన్ని అర్హతలు ఉన్నాయని గ్రామంలో దాదాపు 7 వేల ఎకరాల వరకు సాగుభూమి ఉందని. దాదాపుగా 10 కోట్ల వరకు క్రాప్ లోన్లు ఉన్నాయని 110 వరకు మహిళా సంఘాల గ్రూపులు ఉన్నాయని చిన్నమదూరు గ్రామానికి చుట్టుపక్కల గ్రామాలు బంజర, అప్పిరెడ్డి పల్లె, రాంబోజి గూడెం, రాజీవ్ నగర్, పెద్దమదూర్, గ్రామాలకు కలసి నూతన బ్యాంకు ఏర్పాటు చేయాలని అందువల్ల మహిళలకు రైతులకు యువకులకు ప్రజలకు వీలుగా ఉంటుందని. అందుకోసం నూతన బ్యాంకు ఏర్పాటు చేయాలని ఆర్ బిఐ ఎజిఎమ్ గోమతి కి గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బ్యాంకు సిబ్బంది గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## బండారి రాములుకు మాతృ వియోగం

- **పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం, పెద్ద మాదుర్ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి రాములు గారు మాతృమూర్తి బండారు భీరమ్మ గారు అనారోగ్యంతో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచిన విషయం తెలుసుకొని నేడు వారి ఇంటికి వెళ్లి బీరమ్మ పార్థివదేహం పైన పూలమాల ఉంచి నివాళులర్పించిన బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి, మండల ఉప అధ్యక్షుడు ఉమేష్ తదితరులు. ఈ సందర్భంగా రాములుకి అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.పరామర్శించిన వారిలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నూతన తహసిల్దారుకు పదవీ బాధ్యతలు



**దేవరుప్పుల విశాలభారతి:** మండలానికి నూతన తహసిల్దారిగా అస్పక్యు అహ్మద్ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన పరిపాలన బదిలీలో భాగంగా ఆయనను దేవరుప్పుల మండల తహసిల్దారుగా ప్రభుత్వం నియమించింది. కావున ఈరోజు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## చర్ల–జానంపేట మార్గంలో గోవుల తరలింపు

- **అడ్డుకున్న విశ్వహిందూ పరిషత్**
- **ఆధారాలు చూపించకపోతే కేసులు తప్పవన్న జానంపేట సెక్రెటరీ హుస్సేన్**



**మణుగూరు, విశాలభారతి:** చర్ల నుంచి పినపాక మండలం జానంపేటకు తరలిస్తున్న 34 గోవులను గోరక్షకులు అడ్డుకుని భగ్నం చేశారు. ఈ ఘటనలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి చిలకమర్రి లక్ష్మణ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్త మెడిశెట్టి బాజీ బాబు, భారతీయ జనతా పార్టీ పినపాక మండల అధ్యక్షుడు శివప్రసాద్, దంతులూరి రామచంద్ర రాజు, వెంకటనారాయణ కలిసి గోవుల తరలింపును పట్టుకున్నారు. వాహనంలో గోవులను కఠిన పరిస్థితుల్లో తరలిస్తున్నట్టు గమనించిన వారు వెంటనే అప్రమత్తమై వాహనాన్ని నిలిపివేసి అధికారులకు సమాచారం అందించారు. ప్రాథమిక పరిశీలనలో గోవులను తరలిస్తు వారిని పూర్తిస్థాయిలో ఆధారాలు చూపించాలని జానంపేట సెక్రటరీ ఖాజా హుస్సేన్ ఆదేశించారు . సరైన ఆధారాలు చూపిస్తే గోవులను తిరిగి అందజేస్తామని తెలిపారు. గోవులను సురక్షితంగా విడిపించి, తదుపరి చర్యల కోసం పోలీసులకు అందిస్తామని సెక్రెటరీ తెలిపారు. ఈ సందర్భంగా గోరక్షకులు మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా పెంచాలని డిమాండ్ చేశారు.

## నేడు బిఆర్ఎస్ సమీక్ష సమావేశం

- **విలేకరుల సమావేశంలో కందులు కృష్ణార్జున్ రావు**



**అశ్వాపురం, విశాలభారతి :** మండల కేంద్రంలోని దోసపాటి రంగారావు, భారతి, వర్తక సంఘం కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం 9 గంటలకు బిఆర్ఎస్ పార్టీ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన పలు కీలకమైన అంశాలను చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులను గౌరవంగా సత్కరించ నున్నట్లు తెలిపారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి మండలంలోని 24 పంచాయతీలలో గల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## స్టెల్లా మేరీ స్కూల్లో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

- **ముఖ్యఅతిథిగా ఎంఈఓ సింహరాజు**
- **రెవ.సగిలి ప్రకాష్**




**బూర్గంపాడు, విశాలభారతి:** మొరంపల్లిబంజర స్టెల్లా మేరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు డిసెంబర్ 23 మంగళవారం నాడు దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుమలత మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యను తక్కువ ఫీజులకే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్టు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ సింహరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన చదువు విద్యార్థుల తలరాతన మారుస్తుందని అన్నారు. అనంతరం సగిలి ప్రకాష్ స్కూల్ ను ఉద్దేశించి మాట్లాడుతూ స్టెల్లా మేరీ స్కూల్ నాణ్యమైన విద్య అతి తక్కువ ఫీజులకి అందించడంతో ప్రవేట్ స్కూల్లో చదివించాలన్న తల్లిదండ్రుల కలను సహకారం చేస్తున్న స్టెల్లా మెరిస్కూల్ ను, ప్రిన్సిపల్ సుమలతను ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటైనటువంటి విద్యాసంస్థ స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో రైతు యొక్క గొప్పతనాన్ని చాటుతూ స్వస్తిక్ స్కూల్ చైర్మన్ మరియు ప్రిన్సిపల్ అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రకృతి యొక్క గొప్పతనాన్ని చాటుతూ రైతు కష్టాన్ని ఇష్టాన్ని నష్టాన్ని వ్యవసాయంలో ఉన్న ఆనందాన్ని వచ్చిన అతిథులు ప్రముఖ రచయిత గాయకులు శ్రీ దేశెట్టి ప్రవీణ్ కుమార్ మరియు రైతులు తమ పాటల ద్వారా ప్రత్యేకమైన సందేశం ద్వారా పిల్లలను చైతన్య పరుస్తూ జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ కె చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 వ తారీఖున మాజీ ప్రధానమంత్రి శ్రీ చౌదరిచరణ్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటామని, రైతు దేశానికి వెన్నుముక అని దేశాన్ని కాపాడే సైనికుడి కన్నా కూడా రైతు చాలా గొప్పవాడని, రైతు భూమిని నమ్ముకుని తన కష్టాన్ని అహర్నిశలు తన కుటుంబం కోసం దేశం కోసం త్యాగం చేస్తూ భారతదేశ ముద్దుబిడ్డ లాగా చివర వరకు పనిచేస్తాడని తెలియజేశారు. చౌదరి చరణ్ సింగ్ భారత దేశ ఐదవ ప్రధానమంత్రిగా కార్మిక కర్షక ప్రజల కోసం ఆయన ఎంతో కృషి చేశారని అందువలన ఆయన గౌరవార్థం ఈ రోజున జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటామని, దేశంలోని రైతులందరికీ ప్రజలందరూ రుణపడి ఉంటారని తెలియజేశారు. తర్వాత రైతుల వేషాధారణలో వచ్చిన విద్యార్థిని విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను ప్రశంసించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దాసరి మధు మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా తరతరాలుగా నిలబెట్టగలుగుతున్న ఒకే ఒక్క పౌర సమాజం రైతు. రైతు లేనిదే దేశం లేదు. ఈరోజు అందరికీ ప్రతి పూట 5 వేళ్ళు వెళుతున్నాయి అంటే అది కేవలం రైతు యొక్క త్యాగం ,శ్రమ మాత్రమే. ఇది అందరూ తెలుసుకోవాల్సిన అటువంటి విషయమని అందుకని రైతులను సాదరంగా గౌరవించవలసినటువంటి అవసరం ప్రతి ఒక్క పౌరుడికి ఉందని అది కనీస బాధ్యత అని జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి తెలియజేశారు. ఆరుగాలం కష్టపడి రైతుకి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని రైతు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ తమ తమ జీవితాలను ఒక క్రమ శిక్షణయుతమై నటువంటి ప్రణాళికతో తమ లక్ష్యాలను చేరుకోవాలని అభిలాషించారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన రైతులను సన్మానించి, మెమెంటో లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రభుత్వ జానపద కళాకారుడు శ్రీ దేశెట్టి ప్రవీణ్ కుమార్ రైతు యొక్క ఔన్యాత్యాన్ని, కష్టాన్ని తన గాత్రం ద్వారా విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అందరూ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సరియైన అవగాహన ఏర్పరచుకున్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ కె చంద్రమౌళి, ప్రిన్సిపల్ దాసరి మధు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు రైతులు పాల్గొని జాతీయ రైతు దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలి



- **సస్పెండ్ చేసేంతవరకు పోరాటం ఆగదు**
- **ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం**

**కోదాడ, విశాలభారతి:** పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో 2వ రిలే నిరాహార దీక్ష ఏపూరి సత్యరాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగల ఆధ్వర్యంలో జరిగిన దీక్ష కార్యక్రమంలో కందుకూరు సోమన్న మాదిగ ఎంఎస్పి, రాష్ట్ర నాయకులు ఏపూరి రాజు మాదిగ ఎంఎస్పి, జిల్లా అధికారప్రతినిధి ఎమ్మెస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగలు పాల్గొని పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ కోదాడ పట్టణం గాంధీనగర్ నివాసి మాదిగ బిడ్డ కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు, హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి చేస్తున్న పోరాట ఫలితంగా రాజేష్ మృతికి కారుకులైన కోదాడ రూరల్ సీఐను సస్పెండ్ చేసినప్పటికీ ఈ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి గారు మరియు చిలుకూరు ఎస్సై రెడ్డి కావడం వలన అతన్ని కాపాడుకుంటున్నారని సమాజం భావిస్తుందన్నారు, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారు ఈ యొక్క సమస్యపై మౌనం వీడి సత్వరమే స్పందించాలని తెలియజేస్తూ ఈ నెల 30న కర్ల రాజేష్ సంతాప సభ కార్యక్రమాన్ని కోదాడ పట్టణంలో మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ దీక్షలో కూర్చున్నవారు కోదాడ పట్టణ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ కార్యవర్గ సభ్యులు కందుల శ్రీను, లంజపల్లి లెనిన్ , పంది లక్ష్మయ్య, గంధం రామకృష్ణ, పగిడిపల్లి గోపి, కుదుముల వినయ్, కర్ల కమల్, ప్రవీణ్, పంది సాయి, నెమ్మాది సిద్ధు, తదితరులు ఉన్నారు.

## స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో డ్రాయింగ్ కాంపిటీషన్



**పాల్వంచ, విశాలభారతి:** స్థానిక మున్సిపల్ పరిధిలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్లో క్రిస్మస్ పర్వదినము సందర్భంగా డ్రాయింగ్ కాంపిటీషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ కు సంబంధించిన వివిధ చిత్రాలను ఆకర్షణీయంగా గీశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జి భాస్కర్ రావు ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ విద్యార్థుల్లో దాగివున్న ఆధ్యాత్మిక ప్రతిభను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ కరుణ ప్రేమ శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీక అని అన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమాదేవి స్వరూప మహేశ్వరి ప్రశాంతి ఝాన్సీ సత్య ప్రసాద్ సుల్తానా మాధవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న మహిళా చైతన్య దీప్తి 'ఓల్గా'కు పౌర సన్మానం

- **మీడియా సమావేశంలో నిర్వాహకురాలు సుమతి**




**ఖమ్మం, విశాలభారతి:** ఈ నెల 28న ఖమ్మంలోని వేదిక ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సాహితీవేత్త, కవయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమి మహిళా అవార్డు గ్రహీత, ఓల్గాకు పౌరసన్మానం, అభినందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వేచ్ఛావరణం నిర్వహకురాలు సుమతి తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్యక్రమ వివరాలను వివరించారు. ఈ అభినందన కార్యక్రమానికి ప్రముఖ సాహితీ వేత్తలు మృణాళిని, కాత్యాయని విద్మహే, ప్రతిమ, పాటిబండ్ల రజని హాజరు కానున్నట్లు తెలిపారు. తొలుత 'ఓల్గా తీరం' పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓల్గా రచనలపై ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. అతిథుల సందేశాల అనంతరం ఓల్గా రచనలతో కూడిన నృత్యరూపకాన్ని ప్రదర్శించనునట్లు తెలిపారు. ఇప్పటికే ఓల్గా రచనలపై పలు కాలేజీల విద్యార్థులకు పోటీలు నిర్వహించామని, విజేతలకు వుధ్యాహ్నం తర్వాత బహుమతులు అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మంలోని అన్ని సాహితీ సంస్థలు సహకరిస్తున్నాయని తెలిపారు. అన్ని రంగాల్లోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. సమాజం కోసం నిరంతరం సేవ చేస్తున్న ఓల్గా 75వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద పాల్గొన్నారు.

## కాపర్ వైర్ చోరీ



**కొత్తగూడెం, విశాలభారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కవెంకట్రాంపురంలో రాత్రి దొంగలు 25 కే ట్రాన్స్ఫారం పగలగొట్టి కాపర్ చోరీ చేసుకుని వెళ్ళినారు.

## బాల్యవివాహాలు కాదు... బాల్యానికి భవిష్యత్తు కావాలి




**పాల్వంచ, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను సారం ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల, పాల్వంచలోని ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలను అరికట్టడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కస్తూర్బా బాలికల స్కూల్ మరియు కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులచే బాల్యవివాహాల దుష్పరిణామాలను వివరించే నాటిక ను ప్రదర్శించారు.నాటిక ద్వారా బాల్యవివాహాలు జరిగితే బాలికల విద్య, ఆరోగ్యం, మానసిక వికాసం మరియు భవిష్యత్తుపై కలిగే తీవ్ర ప్రతికూల ప్రభావాలను విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. అలాగే బాల్యవివాహాలను ఏవిధంగా నివారించాలి, సమాజంలో అవగాహన పెంచి వాటిని నిర్మూలించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంత ముఖ్యమో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె మాధవి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీదేవి మాట్లాడుతూ...బాల్యవివాహాలు జరుగుతున్నట్లుగా ఎవరికైనా తెలిసినట్లయితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి అవివాహాలను ఆపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాల్యవివాహాలపై అవగాహన పెరిగి, వాటిని అరికట్టేందుకు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ శెట్టి స్వరూపారాణి నియాజ్ పర్వీన్ విమల కస్తూర్బా కళాశాల ప్రిన్సిపల్ తులసి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వద్దు పిల్లలకు ఉన్నత చదువులే ముద్దు




**భద్రాద్రి జిల్లా, విశాలభరతి:** లక్ష్మీ దేవిపల్లి మండలం లోతువాగు పంచాయతీ పడిగా గుంపు నందు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ గారి ఆదేశాల మేరకు బాల్య వివాహాలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది ఈసందర్భంగా జిల్లా పారా లీగల్ వలేంటర్ ముత్తవరపు జానకిరామ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతివక్కరు కృషి చేయాలని అది ప్రతి వక్కరి బాధ్యత అని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రుల పై చట్టపరమైన చర్యలు ఉంటాయి అని తల్లి దండ్రులు గమనించాలి అనితెలియజేశారు.బాల్య వివాహాలు వద్దు ఉన్నత చదువులే ముద్దు అనే నినాదం తెలుపుతూ బాల్య వివాహాలు చేసే వారిపైన టూల్ ఫ్రీ నెంబర్ 1098 ఫోన్ చేసి పిర్యాదు చేయగలరని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు బాల్య వివాహల అరికట్టాలని కోరారు. చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 గురించి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో పడిగా ఎంకన్న, పడిగా శారదా, కోరం వసంత, కోరం భావని, పడిగా సరిత, పడిగా లక్ష్మీ ప్రసన్న, పడిగా అరవింద్, మెట్ల చిన్నారి,తాటి వెంకటమ్మా, తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో మాజీ కార్పొరేటర్



**సికింద్రాబాద్,విశాల భారతి:** పార్సిగుట్టలో ఎల్లమ్మ తల్లి కళ్యాణం లో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు రవి ప్రసాద్ గౌడ్ లు పాల్గొన్నారు. చిలకలగూడ హనుమాన్ దేవాలయ చైర్మన్ చక్రం నివాసం పార్సిగుట్ట లో జరిగిన ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం లో పాల్గొనడం జరిగింది.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **వ్యక్తిగత గోప్యత చాలా అవసరం**
- **సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్**



**ఖమ్మం, విశాలభారతి:** దేశంలో సైబర్ క్రైమ్‌లు రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల ద్వారానే ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఆన్లైన్లో కష్టపడకుండా డబ్బులు రావాలి, తక్కువ టైంలో ధనవంతులం కావాలి అని ఆశపడేవారు సైబర్ క్రైమ్ కు గురవుతారన్నారు. శ్రమలేని డబ్బు సంపాదన ప్రామాదేనన్నారు. ఆన్లైన్లో అప్లికేషన్ ఫిల్ చేయడం, తెలియని మ్యాట్రిమోనీకి ఫోటోలుతో సహా పూర్తి వివరాలు ఇవ్వడం ద్వారా కూడా సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో ఆధార్ కార్డుతో తీసుకున్న నీ సిమ్ కార్డు పై వేరేవాళ్లు వాడి నేరం చేశారని ఆకేసు మీ మీద పడిందని భయపెట్టి ఒంటరిగా మాట్లాడాలని, డబ్బులు ఇస్తే క్రైమ్ జరగకుండా చూస్తానని చేసేవి సైబర్ క్రైమ్ లే అన్నారు. ఇలా చదువుకున్న వారు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజ్‌లు, లాటరీలు, ఉద్యోగాలు, బహుమతుల పేరిట ఆశ చూపిస్తూ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలను దొంగిలిస్తున్నారని ఏసిపి వివరించారు. అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తెలియని యాప్లను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ముఖ్యంగా ఓటిపి, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని, తాము బ్యాంక్, పోలీస్ ల ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడమే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి ప్రధాన ఆయుధమని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని వివరించారు. ఫిర్యాదు చేయడంలో ఆలస్యం జరిగితే డబ్బు లేదా డేటాను తిరిగి పొందడం కష్టమవుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ తరపున పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మీడియా కూడా ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలని ఏసిపి కోరారు. సైబర్ నేరాలపై సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వ్యక్తులను ఏర్పాటు చేశామని, 7 లక్షల లోపు సైబర్ క్రైమ్ అయితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, ఏడు లక్షలు దాటి సైబర్ క్రైమ్ జరిగితే సైబర్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫేక్ కాల్స్ వస్తే భయపడకుండా, అనవసర కాల్స్ కి స్పందించకుండా ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామా పురుషోత్తం అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జె (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాం నారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్, సీనియర్ నాయకులు తాళ్లూరి మురళి, ఏలూరి వేణు, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లును ఉపసంహరించుకోవాలి



- **జిరామ్‌జి ఉపాధి బిల్లు ప్రతులు దగ్ధం చేసి నిరసన తెలియజేసిన సిపిఎం**

**అశ్వాపురం, విశాలభారతి :** కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన జి రామ్ జి ఉపాధి బిల్లు వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసేలా ఉందని ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం అశ్వాపురం మండలం కమిటీ ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకు రావడం జరిగిందన్నారు. ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమన్నారు. పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని 100 రోజుల పని 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ పార్లమెంటులో వాదించడం దుర్మార్గమన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని, ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు ద్వారా ఇచ్చిందన్నారు. జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని వారు విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయా, దాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల సపోర్టుతో ఏర్పడిన కమిటీ యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారన్నారు. తక్షణమే జీ రామ్ జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాయం నర్సింహారావు, జిల్లా కమిటీ సభ్యుడు గద్దల శ్రీనివాసరావు, దండి రాములు, పినికేశి అశోక్ రెడ్డి, పగడాల సుదాకర్ రెడ్డి, మండెపుడి సాంబశివరావు, మోకాళ్ళ రమేష్ పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ

- **పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బంది సేవలు భేష్**
- **ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి విజయవంతంగా ఆపరేషన్ చేసి సర్కార్ వైద్యంపై నమ్మకం కలిగించారు**
- **కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు**



**పాల్వంచ, విశాలభారతి:** ఆశే లేని చోట ఆయువు పోసి ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడిన డీసీ హెచ్ఎస్ డా. జి. రవిబాబు, వైద్యబృందం సేవలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రశంసించారు. ఈ మేరకు అయిన మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 9న పశ్చిమ బెంగాల్కి చెందిన బిశాల్ తమంగ్ (35) గొంతుకోసుకుని ప్రాణాపాయస్థితికి చేరుకున్నాడునీ వెంటనే స్పందించిన డా. రవి బాబు, వైద్య బృందం డా. రాంప్రసాద్, డా. సోమరాజు దొర, ఈ ఎన్ టి వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్వంచ సామాజికసుపత్రిలో రెండు గంటలు శ్రమించి శస్త్రచికిత్స చేసి అతనికి ప్రాణం పోశారునీ తలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మాత్రమే జరిగే ఆపరేషన్ను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దిగ్వి జయంగా పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోచాహించాల్సిందేనని, తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన శస్త్రచికిత్సతో సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆస్పత్రులవైపు మళ్లించేందుకు దోహదపడుతుందని కూనంనేని పేర్కొన్నారు.

## ఉత్తమ రైతు అవార్డుకు ఎంపికైన గాదె నర్సిరెడ్డి

- **కృషి విజ్ఞాన కేంద్రం ఘనసన్మానం**
- **ఆగ్రో ఫారెస్ట్రీ ఆధ్వర్యంలో మరో సన్మానం**



**బూర్గంపాడు, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కృషి విజ్ఞాన వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో ఉత్తమ రైతు అవార్డ్ అందుకున్న గాదె నర్సిరెడ్డి. ఈ సందర్భంగా గాదె నర్సిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులు ఎన్నో ఆటుపాటులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉత్తమ రైతు అవార్డుకు ఎంపికైనందుకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం సూచనలతో వ్యవసాయ రంగంలో రైతులు సిరులు పండించవచ్చని అన్నారు. ఇటీవలే కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో అధునాతన పరికరాలను ఉపయోగించి వ్యవసాయం చేస్తున్నట్లు వెల్లడించారు.తాను సాగు చేస్తున్న పంటలు వరి, పామాయిల్, కొర్రమీనులు మొదలగునవి సాగు చేస్తున్నట్టు రైతులకు తెలిపారు.

## బండరావిరాల సర్పంచ్‌గ కందికంటి విజయ్ కుమార్

**డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఘన సన్మానం**



విశాల భారతి, అబ్దుల్లాపూర్మెట్ : అబ్దుల్లాపూర్మెట్ మండలం బండరావిరాల గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన స్వేరోస్ మాజీ వైస్ చైర్మన్ కందికంటి విజయ్ కుమార్ ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ (వీఆర్ఎస్) తన నివాసానికి ఆహ్వానించి ఆత్మీయంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ విజయ్ కుమార్‌కు దిశానిర్దేశం చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు.బండ రావిర్యాల ను దేశానికే ఆదర్శంగా నిలిచే గ్రామంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.అలాగే విజయ్ కుమార్ విజయానికి అహర్నిశలు శ్రమించి, నిరంతరం కృషి చేసిన బండరావిరాల స్వేరోస్ కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి సేవలను కొనియాడారు. గ్రామ అభివృద్ధి కోసం స్వేరోస్ ఉద్యమం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసినమధుసూదన్ రెడ్డి



**విశాల భారతి, అబ్దుల్లాపూర్మెట్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మార్గం మధ్యలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని విజయవాడ నేషనల్ హైవే ఎన్‌హెచ్-65 వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నెంబర్-11 సమీపంలో జరిగింది.ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సమస్యలు, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన అంశాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ కార్యదర్శి పాలడుగు నాగార్జున, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు పాలడుగు నితిన్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపైకి దూసుకెళ్లిన లారీ

- **కానిస్టేబుల్ దుర్మరణం - పలువురికి తీవ్ర గాయాలు**
- **ఉప్పరపల్లి పిల్లర్ నెంబర్ 191 సమీపంలో ప్రమాదం**

**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి పిల్లర్ నెంబర్ 191 సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీసులపైకి వేగంగా వచ్చిన లారీ దూసుకెళ్లడంతో ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ అబ్దుల్ సత్తార్ అక్కడికక్కడే మృతిచెందాడు. అదేవిధంగా మరికొందరు పోలీసులకు తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకొన్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తీవ్ర భయాందోళనకు గురయ్యారు. లారీ డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యువకులు వ్యాపారంగంలో రాణించాలి

- **హెరిటేజ్ నూతన పాల కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ రామేశ్వర్**



**విశాలభారతి, మర్పల్లి:** యువకులు అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని వ్యాపారాల్లో అడుగుపెట్టి రాణించాలని మర్పల్లి సర్పంచ్ మదుగు రామేశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల వసతి గృహ సమీపంలో గ్రామానికి చెందిన వసంత్ నూతనంగా ఏర్పాటు చేసిన హెరిటేజ్ పాల కేంద్రాన్ని సర్పంచ్ మధురామేశ్వర్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో యువకులు ఆసక్తి కనబరిచాలని ఏదైనా వ్యాపారం ప్రారంభిస్తే ఆ వ్యాపారాన్ని దినదినాభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా స్వయం ఉపాధి పై దృష్టి సారించి ఆర్థికంగా బలపడాలన్నారు. నేటి సమాజంలో పాలకు చాలా డిమాండ్ ఉందని ప్రతి ఇంట్లో ప్రతిరోజు పాలను తప్పనిసరి తీసుకెళ్తారని వ్యాపారం అభివృద్ధి జరిగి మంచి లాభాలు గడించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్, సలీం, మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# 25న నగరంలో టు కే రన్

- జనవరిలో కవితా సంకలనం ఆవిష్కరణ
- ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరు, మందడపు పిలుపు




**ఖమ్మం, విశాలభారతి:** మాజీ ప్రధానమంత్రి, దీన్ దయాల్ సిద్ధాంతకర్త అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 25న ఖమ్మంలో టుకె రన్ నిర్వహించనున్నట్లు ఉత్సవాల కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాయిపేయి జీవితం, రచనలు, పాలనపై ఒక కవితా సంకలనం తీసుకురానున్నామని తెలిపారు. ఈ కవితా సంకలనానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి 160 వుంది కవులు స్పందించి కవితలు పంపించారని, త్వరలోనే ఆవిష్కరణ చేయనున్నామని తెలిపారు. జయంతి ఉత్సవాల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టామన్నారు. సమాజానికి ఒక శక్తివంతమైన స్ఫూర్తినిచ్చే ప్రదాతగా వాజ్‌పేయి ప్రధానమంత్రిగా తన బాధ్యతలను నిర్వహించడమే కాక తాను నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆదరణ పొందారని అన్నారు. అలాంటి నేతను ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలనే ఆలోచనలతో తాము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను అన్ని రాజకీయ పార్టీలను, పలు స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని ఈ కార్యక్రమాలు చేపడతామన్నారు.

**రేపు ఖమ్మంలో టూ కే రన్**

ఈ నెల 25న గురువారం ఉదయం పటేల్ స్టేడియం నుండి జెడ్పీసెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దుద్దుకూరి తెలిపారు. ప్రజలందరూ భాగస్వాములై అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘనంగా నివాళులర్పించాలన్నారు. అనంతరం ఐఎంఏ హాల్‌లో వాజ్‌పేయి సమకాలీకులను సన్మానించనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో భాగంగా వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేయనున్నామన్నారు. వారితోపాటు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేసి ఆ మేరకు వారిని ఆదుకోవాలని ఆలోచన చేసినట్లు తెలిపారు. ఆరోగ్యపరంగా ప్రజలకు వైద్య సేవలు అందించాలని దృక్పథంతో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నామన్నారు. నూతన సంవత్సరం జనవరిలో తలపెట్టిన అటల్ బిహారీ వాజ్పేయి కవితా సంకలనం ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములు చేయాలని కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. అందుకోసం తమ కమిటీ ఏర్పాట్లలో ఉందన్నారు. జనవరిలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలందరూ తమకు సహకరించి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, కోశాధికారి మల్లెంపాటి రమేష్ పాల్గొన్నారు.

## జేఏసీ పిలుపుమేరకు ప్రశాంతంగా బంధు



**రాజేంద్రనగర్, విశాలభారతి :** శంషాబాద్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంధు ప్రశాంతంగా కొనసాగుతుంది. ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేశారు. శంషాబాద్ ను చార్మినార్ జోన్ లో కలపవద్దని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శంషాబాద్ ఆస్తిత్వాన్ని దెబ్బతీయొద్దని హితవు పలికారు. పార్టీలకు అతీతంగా పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇక్కడి ప్రజల మనోభావాలను దృష్టిలోకి ఉంచుకొని శంషాబాద్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్ గా తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున దీక్షలు నిర్వహిస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా జేఏసీ నాయకులు అందరూ మద్దతు పలుకుతున్నారు. వందలాదిమంది స్వచ్ఛందంగా పాల్గొని రోడ్లపైకి వచ్చారు.

## స్వర్ణ కంకణ ప్రదానోత్సవం




**ముషీరాబాద్,విశాలభారతి:** పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కె. హెచ్ ఎస్. జగదాంబ సేవలకు గుర్తింపుగా స్వర్ణ కంకణ ప్రదానోత్సవం జరిగింది. ఆకాష్ ఇంటర్నేషనల్ సంస్థ 25వ వార్షికోత్సవంలో బాగంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి పురస్కారాలను అందించారు.ఇందులో బాగంగా జగదాంబకు స్వర్ణ కంకణ పురస్కారానికి ఎంపిక చేయగా ఆమె నాలుగు రోజుల క్రితం హఠాత్తుగా మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో శాసనమండలి పక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, మాజీ కేంద్ర మంత్రి వేణు గోపాలాచారిలు పింగళి ట్రస్టు ప్రతినిధి శ్రీకాంత్ కు స్వర్ణ కంకణ పురస్కారాన్నీ అందించారు.

## మర్పల్లి ఆదర్శ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**విశాలభారతి, మర్పల్లి:** గణితం దైనందిన జీవితంలో కీలకమైన శాస్త్రమని,విద్యార్థులు గణితంపై ఆసక్తి పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రమీల విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాల, లో మంగళవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా క్రిస్మస్ పండుగ వేడుకలను విద్యార్థులతో జరుపుకున్నారు. సాంస్కృతిక నాట్యం పాటలను ఎంతో చక్కగా ప్రదర్శించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న భారతదేశ గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని జాతీయ గణిత దినోత్సవంగా విద్యార్థులు జరుపుకుంటారు.గణిత ప్రతిజ్ఞతో అసెంబ్లీని ప్రారంభించారు. అనంతరం మాథ్స్ ఫేర్, గణిత రంగవల్లులు, స్పెల్ బి నెంబర్లతో ఆటలు,క్విజ్ పోటీలు, గణిత మోడల్ ప్రదర్శనలు వంటి ఆకర్షణీయ కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రమీల మాట్లాడుతూ, విద్యార్థులు గణితంలో పట్టు సాధించాలంటే ఎప్పటికప్పుడు ప్రాక్టీస్ చేయాలని అప్పుడే గణితంపై పట్టు సాధిస్తారని విద్యార్థులకు సూచించారు. గణితం మన జీవితంలో ఎంతో కీలక పాత్ర పోషించడంతో విద్యార్థులు గణితంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు కలలపై దృష్టి సారించి వాటిని నేర్చుకోవాలి అన్నారు. క్రమశిక్షణతో కూడిన చదువు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో ఆకర్షించాయన్నారు. ఈ కార్యక్రమంలో గణిత బోధన ఉపాధ్యాయులు నర్సింలు, కల్పన ,నవీన్ కుమార్, ఉపాధ్యాయ బృందం మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 'యూత్‌క్రిస్మస్' వేడుకలు



**కూకట్ పల్లి, విశాలభారతి:** యేసుక్రీస్తు జననం సందర్భంగా ప్రపంచమంతా ఆనందోత్సాహాలతో జరుపుకునే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, సనత్ నగర్ డివిజన్ ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యూత్‌క్రిస్మస్' వేడుకలు సోమవారం సాయంత్రం అంబరాన్నంటాయి. చర్చ్ యూత్ ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు లిటిల్ బ్లెస్సింగ్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఏమ్.జె. పరంజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై వాక్యోపదేశం చేశారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆయన ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ స్ఫూర్తిని, యేసుక్రీస్తు నిస్వార్థమైన ప్రేమ సందేశాన్ని వివరిస్తూ, సభలో పాల్గొన్న వారందరికీ అమూల్యమైన సందేశాన్ని అందించారు. యూత్ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్‌తో యవ్వనస్థులు సమైక్యంగా ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపించి, ఆకర్షణీయమైన నృత్యాలు చేశారు. ఈ ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా చర్చ్ సభ్యులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు రేవ్. ఎర్ర శ్రీనివాస్, రేవ్. ఏమ్.జె. క్లెమెంట్ , యూత్ ఛైర్మెన్ సానిల్, సభ్యులు బన్నీ, అనిల్, జెస్సీ, స్టెల్లా, వసుంధర, అనురాధ, జెస్సికా, షారన్, రెచల్, క్రిస్సీ, ఉదయ్, రత్నం, సుమాంజలి, జయంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మేడిపల్లిలో సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు



**మేడిపల్లి విశాలభారతి:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి అనుగ్రహ కరుణాకటాక్షాలతో స్వామివారి జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుగుతున్న సత్యసాయి రథయాత్రలో భాగంగా మన తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసినటువంటి స్వామివారి రథము మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మేడిపల్లి సమితికి సోమవారం శ్రీ సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథాన్ని శివం నుంచి మేడిపల్లికి తీసుకురావడం జరిగింది.మేడిపల్లి ధర్మరాజు ఇంటిదగ్గర రాత్రి స్వామివారి రథం బసచేయడం జరిగింది.మంగళవారం 5 గంటల 20 నిమిషాలకు ఓంకార సుప్రభాతం, నగర సంకీర్తన తర్వాత పూజా కార్యక్రమాలు ముగించుకొని స్వామివారి రథం శంకర్ నగర్ విహారిక ఎంక్లేవ్, మేడిపల్లి, కమలానగర్ తదితర కాలనీలలో ఊరేగింపు చేయించుకొని కమలానగర్లోని గణేష్ మండపం వరకు వివిధ కార్యక్రమాలు చేసుకుంటూ చేరుకోవడం జరిగింది. స్వామివారికి నైవేద్యం హారతులు సమర్పించి నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు కార్యకర్తలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉత్సాహంతో పాల్గొనడం జరిగింది. బాలవికాస్ పిల్లలు కూడా వివిధ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.గంగిరెద్దులు, హారతులు తదితర సాంప్రదాయక కార్యక్రమాలు కూడా చక్కగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సోమ సుందరం, పుట్టపర్తి సేవా కార్యక్రమాల ఇంచార్జ్ యాదగిరి రావు, శ్రీ సత్య సాయి సేవ సమితి మేడిపల్లి కన్వీనర్ నరసింహారావు, మహిళా కోఆర్డినేటర్ లక్ష్మీ ,ఆధ్యాత్మిక సమన్వయకర్త పుర ప్రముఖులు మోహన్ రెడ్డి,సర్వీస్ కోఆర్డినేటర్ పవన్ కుమార్,యూత్ కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ పట్నాయక్, తర్వాత ధర్మరాజు,అంజిరెడ్డి, బాలవికాస్ ఇన్చార్జీలు, బాలవికాస్ పిల్లలు తర్వాత మిగతా వాలంటీర్లు కార్యకర్తలు పాల్గొని దిగ్విజయం చేశారు.

## మాదాసు అఖిల్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు



**మణుగూరు, విశాలభారతి:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మణుగూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంగళ వారం నాడు సందర్శించారు. ఈ సర్వేలో అనేక సమస్యలను ఎస్ఎఫ్ఐ నాయకులు గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని సెమిస్టర్ పరీక్షలు దగ్గర పడుతున్న వేళ విద్యార్థులకు సరిపడా లెక్చరర్లు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఒక్క అధ్యాపకుడు రెండు నుండి మూడు సబ్జెక్టులు బోధించడం వల్ల అధ్యాపకులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. కామర్స్ సబ్జెక్టు బోధించడానికి ఇద్దరు అధ్యాపకులు అవసరం కానీ ఒక అధ్యాపకుడు రిటైర్ అయి మూడు నెలలు అవుతున్న ఇంతవరకు ఆ స్థానాన్ని భర్తీ చేయకపోవడం ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టిలో లేకపోవడం తీవ్ర విచారకరం, అదే విధంగా తెలుగు విభాగానికి ఒక అధ్యాపకుడే ఉండడం అన్ని తరగతులను ఆయనే బోధించడంతో తెలుగు సబ్జెక్టు కూడా విద్యార్థులకు అందడం లేదన్నారు. ఇలా విద్యార్థులకు సరిపడా అధ్యాపకులు లేని కారణంగా విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేరు అని వారు తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయడానికి కమిషనరేట్ కు ప్రతిపాదన పెట్టి అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత ప్రిన్సిపల్ పై ఉన్నప్పటికీ ప్రిన్సిపల్ తీవ్ర అలసత్వం చేస్తున్నారని వారు అన్నారు. అలాగే డిగ్రీ కళాశాలలో మూత్రశాలలు పరిశుభ్రంగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్ పర్యవేక్షణ కూడా సరిగ్గా లేదు. కాబట్టి ఇప్పటికైనా పరీక్షల సమయం దాకా ఆయా సబ్జెక్టులకు గెస్ట్ ఫ్యాకల్టీని విద్యార్థులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. తరువాత పర్మినెంట్ పోస్టులను కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శుభోదయ కాలనీలో పార్క్ అభివృద్ధి పనుల పరిశీలన

- నాణ్యత, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి – కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో కొనసాగుతున్న పార్క్ అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్ చుట్టూ ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్ పనులను పరిశీలించి, పనుల్లో నాణ్యతతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శుభోదయ కాలనీలోని పార్కును ప్రజల వినియోగానికి అనుకూలంగా, సురక్షితంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వల్ల చిన్నారులు, మహిళలు, వృద్ధులు నిశ్చింతగా పార్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్కులో వాకింగ్ ట్రాక్, గ్రీనరీ అభివృద్ధి, సరైన లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలను దశలవారీగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా శుభోదయ కాలనీలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్ల దుస్థితి, స్ట్రీట్ లైట్లు, తాగునీటి సమస్యలను కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ , ఆయా సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.కాలనీ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజలు సూచనలు అందిస్తే మరింత మెరుగైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, కాలనీ అధ్యక్షులు ఇట్టబోయిన నర్సింహా, కాలనీవాసులు గాఫర్‌తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై సమీక్షించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, విశాలభారతి:**

రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు ప్రధానంగా బస్తీ వాసులు ఎదుర్కొంటున్న భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పనులను ,అదే విధంగా దెబ్బతిన్న సీసీ రోడ్డులను మరియు ఇతర సమస్యలపై రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మరియు హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ & ఎస్ బి మరియు జిహెచ్ఎంసి అధికారులు పార్టీ నాయకులు బస్తీ వాసులతో కలిసి విస్తృతంగా కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని బస్తీ వాసులకు తెలియజేయడం జరిగింది. అధికారులను ఆదేశిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగింది. చిన్న సమస్యలు మ్యాన్ హోల్స్ కవర్, గని ప్యాచ్ వర్క్ పనులను ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లపుడు సిద్ధంగా ఉంటానన్ని బస్తీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ గోదా పాండు యాదవ్, రావుల భాస్కర్, రమేష్ రెడ్డి,గోపాల్ నాయక్, మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, బబ్లూ, మధుసూదన్ రెడ్డి, కుర్మయ్య, భాస్కర్, శ్రీరాములు, కిషన్ నాయక్, సురేష్ మధు శంకర్ రెడ్డి జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హరీష్, లోక్ నాథ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ శేఖర్, జవాన్ ప్రకాష్, బస్తీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనాథ పిల్లలకు అండగా సర్పంచ్ అల్లే ఐలయ్య

- ఆదర్శ్ హోమ్ ఫర్ చిల్డ్రన్స్ ట్రస్‌ట్‌కు ఆర్థిక సహాయం అందజేత



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** అబ్దుల్లాపూర్మెట్ మండలం,లష్కర్ గూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అల్లే ఐలయ్య మానవత్వానికి ప్రతీకగా నిలిచారు. నిరుపేద అనాథ పిల్లల సంక్షేమం కోసం ముందుకొచ్చిన ఆయన, ఆదర్శ్ హోమ్ ఫర్ చిల్డ్రన్స్ ట్రస్‌ట్‌కు ఆర్థిక సహాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అల్లే ఐలయ్య మాట్లాడుతూ.. తల్లిదండ్రులు లేని నిరుపేద అనాథ పిల్లలకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. పిల్లలకు కావలసిన ప్రాథమిక అవసరాలు, విద్య, ఆరోగ్య సంరక్షణలో ఎలాంటి లోటు లేకుండా ట్రస్ట్ సిబ్బంది బాధ్యతగా చూసుకోవాలని కోరారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.నిరుపేద అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ట్రస్ట్ నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొంటూ, సర్పంచ్ అల్లే ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లష్కర్ గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీమ విభేదాలు సృషించే యత్నం



**సికింద్రాబాద్, విశాల భారతి:** బీఆర్స్ అదినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గోదావరి నదీజలాల మీద, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఉద్దేశించి జల దోపిడి చేస్తూన్నారని ప్రజలను తప్పుదోవ పట్టించి మళ్ళీ ప్రాంతీమ విభేదాలు సృషించాలానే కుయుక్తులను తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ ఇంఛార్జ్ వల్లారపు శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండిచారు.తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడి పై అబద్ధపు ప్రచారాలు చేసి చేసి అదికారంలోకి వచ్చారు, మళ్లి ఇప్పుడు అవే అబద్ధపు ప్రచారాలతో తేలంగాణ సెంటిమ్ంట్ ను రాజేసి తెలుగు ప్రజలమధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య గొడవలు సృష్టించాలని కే సి ఆర్ చూస్తూన్నాడని పేర్కొన్నారు. అన్యాయంగా అక్రమంగా చంద్రబాబుని అవినీతే జరగని స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇరికించి జైల్లో వేసినప్పుడు మీ పుత్రరత్నం కే టి ఆర్ అసందర్భ ప్రేలాపనలకి తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఎక్కడ కుర్చోపెట్టారో మర్చిపోయారా కే సి ఆర్.భారతదేశ చరిత్రలో ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అరెస్ట్ అయితే ఐ టి ఉద్యోగులు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేయడం ఎప్పుడైనా చూసారా , అది మా అధినేత చంద్రబాబు నిజాయితీకి నిబద్ధతకి లభించిన గొప్ప గౌరవం. తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో చాలా చోట్ల ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించడంతో జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.

మహబూబ్ నగర్ జిల్లాకు వెల్లి కుర్చి వేసుకోని ప్రాజేక్టులను పూర్తి చెస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మరి 10 సంత్సరాలపాటు అదికారంలో ఉండి ఎందుకు ఆ ప్రాజెక్టుని పూర్తిచెయ్యలేదో ముందు తెలంగాణ ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కెసీఆర్ 10 సంత్సరాల పాలనలో కోట్ల రూపాయలు చేతులు మారాయిని తన సొంత కూతురు కవిత దుమ్మెత్తి పోస్తుంచే వాటికి సమాదానం చెప్పకుండా 20 సంత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ని విమర్శించడమేమిటమని ప్రశ్నించారు. అదికారం కోల్పోయూక 2 సంపత్సరాలు ఫాంహౌస్లో పడుకోని మల్లి ఇప్పుడు ప్రజలలో భావోద్వేగాలను రెచ్చగోట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తూన్నారని ఆక్షేపించారు.రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అవుతున్న ఇంకా చంద్రబాబును విమర్శించడం విడ్డురంగా ఉంది. కేసిఆర్ నీమాయ మాటలు ప్రజలు ఇక నమ్మరని, తమరు ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు.ప్రతిపక్ష హోదా ఉన్నా కెసీఆర్ 2సంవత్సరాలు ఫామ్ హౌజ్ లో పండుకోని ఈ రోజు బయిటకి వచ్చి , నిరంతరం ప్రజలకోసం కష్టపడే విజన్ ఉన్న మా నాయకుడు చంద్రబాబు నాయుడు ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.

## భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నరేష్ కుమార్



**మేడిపల్లి విశాలభారతి:** భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నర్సింగోజు నరేష్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ లా అండ్ జ్యుడిషియల్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం తనను స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమించడం సంతోషకరంగా ఉందని, తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని నరేష్ కుమార్ తెలిపారు. కౌన్సిల్ మెంబర్ గా నియమించిన కేంద్ర ప్రభుత్వానికి, సహకరించిన సీనియర్ న్యాయవాదులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## 'వారణాసి' కోసం యుద్ధవిద్య నేర్చుకున్న మహేశ్..

# ట్రైనర్ ఏం చెప్పారంటే!

'వారణాసి'తో బాక్సాఫీస్ వద్ద సరికొత్తరికార్డులు సృష్టించేందుకు రాజమౌళి , మహేశ్ బాబు సిద్ధమవుతున్నారు. దీని కోసం మహేశ్ బాబు ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టునేర్చుకున్నారు. ఆయనకు శిక్షణ ఇచ్చిన ట్రైనర్ పెట్టిన పోస్ట్‌తో ఈ విషయం బయటకు వచ్చింది. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన కలరిపయట్టు నేర్చుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన హరికృష్ణ మహేశ్‌కు ఈ ట్రైనింగ్ ఇచ్చారు. తాజాగా హరికృష్ణ ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "నేను గత సంవత్సరం మహేశ్ సర్‌కు శిక్షణ ఇచ్చాను. కానీ సమయం వచ్చేవరకూ ఆ విషయాన్ని బయటపెట్టొద్దని చిత్రబృందం కోరింది. అందుకే ఇప్పటివరకూ వెల్లడించలేదు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు వర్క్ చేస్తానని అనుకోలేదు. మహేశ్‌కు ట్రైనింగ్ ఇవ్వడం చాలా ఆనందాన్నిచ్చింది" "ఈ ఏడాది జనవరిలో వారణాసి షూటింగ్‌కు వెళ్లే ముందే మహేశ్ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నారు. కలరిపయట్టు కూడా అందులో భాగమే. నేను ఆయన కంటే చాలా చిన్నవాడిని కానీ, ఆయన నన్ను గౌరవించిన విధానం చూసి ఆశ్చర్యపోయాను. నేను చెప్పిన ప్రతి పనీ చేసేవారు. మొదట రెండు నెలలు అనుకున్న ట్రైనింగ్ తర్వాత మరికొన్ని నెలలు పొడిగించాం" అని హరి వెల్లడించారు.గతంలో ఈ యుద్ధ విద్యను 'కాంతర' కోసం రిషబ్, 'ఇండియన్ 2' కోసం కాజల్ నేర్చుకున్నారు. "కలరిపయట్టు' అనేది ఓ పురాతన కేరళ యుద్ధ కళ. దీనినుంచే కుంగ్ ఫు, కరాటే, తైక్వాండో వంటి ఎన్నో మార్షల్ ఆర్ట్స్ పుట్టుకొచ్చాయి. గెరిల్లా యుద్ధానికి దీన్ని ఎక్కువగా ఉపయోగించేవారు. దీన్ని సాధన చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా శక్తిని పొందొచ్చు" అని గతంలో కాజల్ దీనిపై పోస్ట్ పెట్టారు. 'వారణాసి' యాక్షన్ అడ్వెంచర్‌గా రానుంది. మహేశ్ కొన్ని సన్నివేశాల్లో రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా , కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలన్నది రాజమౌళి ప్లాన్.



## సమంతతో వర్క్ చేయడం చాలా ఈజీ: బాలీవుడ్ నటుడు

సమంత అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో సమంత సరసన బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య నటిస్తున్నారు. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో ఆమెతో కలిసి వర్క్ చేయడం గురించి మాట్లాడారు. "ఈ చిత్రంలో మా ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది. ఆమె దీనికి నిర్మాత అయినప్పటికీ సెట్‌లో ఎప్పుడూ నటిగానే వ్యవహరిస్తారు. దీని షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇంకా చాలా ఉంది. సమంతతో వర్క్ చేయడం చాలా సులభం. ఈ సినిమా టీమ్‌ను ఎప్పటికీ మర్చిపోలేను" అని గుల్షన్ తెలిపారు. సమంత సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై 'మా ఇంటి బంగారం' రూపొందుతోంది. 'ఓ బేబీ' విజయం తర్వాత నందిని రెడ్డి సమంత కలయికలో వస్తున్న చిత్రమిది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో సమంత మునుపెన్నడూ చూడని లుక్‌లో కనిపించనుందని చిత్రవర్గాలు తెలిపాయి.

## మూడు కేజీల బరువు పెరగడం వల్ల ఓ పెద్ద ప్రాజెక్ట్ కోల్పోయా

'చక్కనమ్మ చిక్కినా అందమే' అంటుంటారు. కథానాయికలు ఎంత నాజూగ్గా ఉంటే అన్ని అవకాశాలు తలుపు తడతాయి. ఈ విషయంలో అశ్రద్ధగా ఉండటంతో ఓ పెద్ద ప్రాజెక్ట్ కోల్పోయానని బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే చెబుతున్నారు. ఆమె కీలక పాత్రలో నటించిన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్'. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె మాట్లాడారు. "నేను ఎప్పుడైనా బరువు పెరిగితే నాకు చాలా బాధగా ఉంటుంది. ఈ హెచ్చుతగ్గుల కారణంగా శారీరకంగా ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి. నేనేమీ అబద్ధం చెప్పడం లేదు. బరువు పెరిగానని అనిపించినప్పుడల్లా త్వరగా తగ్గేయాలన్న ఆలోచన వచ్చేస్తుంది. ఈ విషయంలో ఇటీవల ఓ థెరపిస్ట్‌ను కూడా కలిశా. ఇలా అతిగా ఆలోచించడం కూడా ఓ సమస్య. బరువు పెరగడం వల్ల నాపై ప్రభావం చూపింది. అందుకే థెరపీ తీసుకోవాల్సి వస్తోంది" "కొన్ని రోజుల కిందట ఒక పెద్ద సినిమాలో అవకాశం వచ్చింది. నేను నటిస్తాననే ఉద్దేశంతోనే నా కోసం ఆ పాత్రను తీర్చిదిద్దారు. ఆ సమయంలో నేను లండన్‌లో డ్యాన్స్ నేర్చుకుంటున్నా. కొన్ని రోజులు విహారయాత్రకు వెళ్లి వచ్చాక షూటింగ్‌కు వస్తానని చెప్పా. నేను ఇక్కడకు వచ్చేసరికి కాస్త బరువు పెరిగాను. నా వయసును పరిగణనలోకి తీసుకుంటే మెటబాలిజం సమర్థంగా పనిచేస్తుంది. షూటింగ్‌కు మరో నాలుగైదు నెలలు పడుతుందని అనుకున్నా. నేను విహారయాత్ర నుంచి రాగానే వాళ్లు షూటింగ్ మొదలు పెట్టేశారు. నాతో చర్చించి నా పాత్రకు సంబంధించిన ఫొటో షూట్ చేశారు. తీరా చూస్తే, కాస్త బొద్దుగా కనిపించా. దాంతో ఆ ప్రాజెక్ట్ నుంచి నన్ను తీసేశారు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఇద్దరు కొత్త నటులను వారు పరిచయం చేశారు. వారి జీవితమే మారిపోయింది" "ఇంతకీ నేను పెరిగిన బరువు ఎంతో తెలుసా? 34 కిలోలు మాత్రమే. ఒకవేళ ఆ సినిమా నేను చేసి ఉంటే, నా కెరీర్ మరోలా ఉండేది. ఏది జరిగితే అదే మంచిదనుకుంటాను. నా విలువ ఏంటో నాకు తెలుసు. హీరోయిన్‌ల బరువు గురించి మాట్లాడటం ఇండస్ట్రీలో సర్వసాధారణమే అయినా, దాన్ని జీర్ణించుకోవడం కాస్త కష్టం" అని రాధికా అభిప్రాయపడ్డారు. ఇటీవల ఇంటర్వ్యూలోనూ మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితుల కారణంగానే దక్షిణాది సినిమాలు చేయాల్సి వచ్చిందన్నారు. కొన్నిసార్లు సెట్‌లో భయంకరమైన అనుభవాలను ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఆ రోజుల గురించి ఆలోచిస్తే ఇప్పటికీ తన గుండె భయంతో కొట్టుకుంటుం






## ప్రతిక్షణం మనమేంటో గుర్తుచేస్తేనే...!

"చిత్రపరిశ్రమకు జ్ఞాపకశక్తి చాలా తక్కువ.. మీరు కొన్ని రోజులు కనిపించకపోతే మిమ్మల్ని మర్చిపోతార"ని అంటోంది బాలీవుడ్ నాయిక చిత్రాంగద సింగ్. మీరు చేసే పనిని, మీరేం చేయగలరో అనేది ఇక్కడ ప్రతిక్షణం ప్రేక్షకులకు గుర్తుచేస్తూనే ఉండాలని చెప్తోంది. ప్రస్తుతం అగ్రహీరో సల్మాన్ ఖాన్ సరసన 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'లో నటిస్తున్న కథానాయికీమె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తొలినాళ్లలో పెద్ద ప్రాజెక్టులకు నో చెప్పడం వల్ల అవకాశాలు ఎలా చేజారిపోయాయో పంచుకుంది. "గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్' సినిమాలో నటించే అవకాశాన్ని తిరస్కరించాను. 'తను వెడ్స్ మను'కి కూడా నో చెప్పాను. ఇది కంగనా కెరీర్‌లోనే మైలురాయిగా మారింది. ప్రారంభంలో చాలా మంది మాటలు విని ప్రాధాన్యం లేని చిత్రాల్ని ఎంపిక చేసుకున్నా. షారుక్ ఖాన్‌తో కలిసి 'చల్తే చల్తే' సినిమాలో నటించే అవకాశాన్ని చేజార్చుకున్నా. ఇలా నా ఆలోచనలకు కాకుండా వేరే వాళ్ల మాటలకు విలువ ఇచ్చి ఎన్నో గొప్ప చిత్రాల్ని తిరస్కరించాన"ని అంది చిత్రాంగద.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.